షణ్ముఖ SHANMUKHAVELUGU APTEL/2023/89152

# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు తెలుగు దినపత్రిక

సంపుటి : 1 సంచిక : 331 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ గురువారం 17 అక్టోబర్ 2024 పేజీలు 8 : వెల 5/- ఒంగోలు

VOLUME : 01 ISSUE : 331 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Thursday 17 October 2024 PAGES : 8 PRICE : 5/-

## ఏపీలో రిపోర్ట్ చేయాల్సిందే


- ఏపీ, తెలంగాణ ఐఏఎస్ అధికారులకు హైకోర్టులో చుక్కెదురు
- తమను రిలీవ్ చేయకుండా ఆదేశాలు ఇవ్వాలని ఐఏఎస్ అధికారుల పిటిషన్
- ముందు మీరు డీవోపీటీ కేటాయించిన రాష్ట్రాల్లో చేరాలని హైకోర్టు ఆదేశం
- మీరు ఎక్కడ పని చేయాలో కేంద్రం నిర్ణయిస్తుందన్న హైకోర్టు
- వాదనలు విని... ఐఏఎస్ అధికారుల పిటిషన్లను కొట్టివేసిన హైకోర్టు

-2లో



## ఏపీకి పొంచి ఉన్న భారీ వాయుగుండం!

- మచిలీపట్నం, నిజాంపట్నం పోర్టులకు మూడో నెంబర్ ప్రమాద హెచ్చరిక
- కాకినాడ, విశాఖ, గంగవరం పోర్టులకు ఒకటో నెంబర్ ప్రమాద
- రాయలసీమ జిల్లాల్లో విస్తారంగా వర్షాలు
- ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు, వైఎస్సార్ జిల్లాలకు ఆకస్మిక వరద హెచ్చరికలు
- బంగాళాఖాతంలో వాయుగుండం
- నెల్లూరుకు 370 కి.మీ దూరంలో కేంద్రీకృతం
- భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం
- లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్న వాతావరణ శాఖ



**అమరావతి**

బంగాళాఖాతంలో వాయుగుండం తీరంవైపు దూసుకొస్తోంది. ఇది నెల్లూరు-పుదుచ్చేరి మధ్య గురువారం తీరం దాటే అవకాశం ఉంది. దీని ప్రభావంతో దక్షిణ కోస్తా, రాయలసీమలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తున్నాయి. కొన్ని ప్రాంతాల్లో ఆకస్మిక వరదలు వచ్చే అవకాశం ఉందని ఐఎండీ హెచ్చరించింది. బంగాళాఖాతంలో ఏర్పడ్డ తీవ్ర అల్పపీడనం పశ్చిమ వాయవ్య దిశగా కదులుతూ మంగళవారం సాయంత్రం వాయుగుండంగా బలపడింది. ఇది ఉత్తర తమిళనాడు, పుదుచ్చేరి, ఏపీలోని దక్షిణ కోస్తా తీరాల వైపు - మిగతా2లో



## జమ్ముకశ్మీర్‌లో భారీ అగ్నిప్రమాదం

- 68 ఇళ్లు దగ్ధం
- ఇళ్లు కాలిపోవడంతో నివాసితులు రోడ్డు పాలయ్యారు.
- అగ్నిప్రమాదంలో ఇళ్లు కోల్పోయిన వారికి తాత్కాలిక టెంట్లలో ఆశ్రయం
- బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయంతోపాటు పునరావాసాన్ని కల్పించే చర్యలు

## పారిశ్రామికాభివృద్ధి పాలసీ 4.0కు

# కేబినెట్ ఆమోదం

- పారిశ్రామిక పార్కుల ఏర్పాటు నూతన పాలసీ
- రాష్ట్రంలో గుంతలు లేని రోడ్లు కనిపించాలి
- 11.20 లక్షల ఉద్యోగాలు కల్పించేందుకై కేబినెట్ సబ్ కమిటీ చేసిన ప్రతిపాదనకు ఆమోదం
- కేబినెట్ సమావేశంలో సీఎం చంద్రబాబు
- ఏపీ పారిశ్రామికాభివృద్ధి పాలసీకి కేబినెట్ ఆమోదం
- ఏపీ క్లీన్ ఎనర్జీ పాలసీకి ఆమోదం
- ఎంఎస్ఎంఈ పాలసీ, ఎలక్ట్రానిక్స్ పరిశ్రమలను ప్రోత్సహించేలా కొత్తపాలసీపై చర్చ
- మల్లవెల్లి పారిశ్రామిక పార్కులో 349 మందికి భూ కేటాయింపులపై సమావేశంలో కీలక నిర్ణయం
- ఇండస్ట్రియల్ పార్కుకు సంబంధించిన కొన్ని సమస్యలపై ఏపీఐఐసీ ప్రతిపాదించిన ప్రణాళికకు ఆమోదం.



**అమరావతి**

ఆంధ్రప్రదేశ్‌లో పారిశ్రామికాభివృద్ధి పాలసీ 4.0 కు రాష్ట్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. వీటితో పాటు మరికొన్ని పాలసీలకు గ్రీన్ సిగ్నల్ తెలిపింది. బుధవారం ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన కేబినెట్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పారిశ్రామిక విధానం పై సుదీర్ఘంగా చర్చించింది. ఈ సందర్భంగా ఏపీ క్లీన్ ఎనర్జీ పాలసీకి ఆమోదం ప్రకటించింది. 20 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా పారిశ్రామిక పాలసీని ఖరారు చేసింది. పారిశ్రామిక ప్రోత్సాహకాలను ఎస్క్రో ఖాతాలో వేసేలా విధానాన్ని ప్రకటించింది. ఏపీ ఫుడ్ ప్రాసెసింగ్ పాలసీపైనా చర్చ జరిగింది. నూతన ఎంఎస్ఎంఈ పాలసీకి కేబినెట్ఆమోదం తెలిపింది. 2030 నాటికి ఇంటింటికీ పారిశ్రామికవేత్త అంశంతో ఎంఎస్ఎంఈ పాలసీ, ఎలక్ట్రానిక్స్ - మిగతా2లో



## ఏక్‌నాథ్ షిండేనే మహాయుతి సీఎం అభ్యర్థి


- సీఎం ఎవరో సంకేతాలిచ్చిన దేవేంద్ర ఫడ్నవిస్
- "సీఎం అభ్యర్థిని ప్రకటించాల్సిన పని మాకు లేదు
- మా ముఖ్యమంత్రి ఇక్కడే కూర్చున్నారు
- ఎలాగూ అధికారంలోకి రామని తెలిసే సీఎం అభ్యర్థిని ఎంవీఏ ప్రకటించడం లేదు

## మంత్రులకు వార్నింగ్

- ఇసుక, మద్యం పాలసీలో ఎమ్మెల్యేలు ఎవరూ జోక్యం చేసుకోవొద్దు
- ఇసుకను ఎడ్లబండ్లు, ట్రాక్టర్‌పై ఉచితంగా తీసుకెళ్లే హక్కు గ్రామస్థులకు ఉంది
- నిర్లక్ష్యాన్ని ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించబోనని, వెంటనే మార్పు రావాలని
- ఇసుక పాలసీ అమలుకు జిల్లాకు ఒక మంత్రిని ఇన్‌ఛార్జిగా నియమించాం
- జిల్లాలో ఇసుక పంపిణీలో అవినీతి, అక్రమాలు జరుగుకుండా చూడవలిసిన బాధ్యత మంత్రులపైనే ఉంది

**అమరావతి**

ఏపీలో ఇసుక, మద్యం పాలసీలో మంత్రులు, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు ఎవరూ కూడా జోక్యం చేసుకోవద్దని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. ఏపీ కేబినెట్ సమావేశంలోనూ ఈ విషయాన్ని మంత్రులకు వివరించానని తెలిపారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఇసుకను ఎడ్లబండ్లు, ట్రాక్టర్‌పై ఉచితంగా తీసుకెళ్లే హక్కు గ్రామస్థులకు ఉందని తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లో ఉచిత ఇసుక విధానం యొక్క లక్ష్యం నెరవేరాలని ముఖ్యమంత్రి - మిగతా2లో





## మోదీ దీపావళి గిఫ్ట్..

- కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు 3 శాతం డీఏ పెంపు
- 48లక్షల ఉద్యోగులు.. 67లక్షల మంది పెన్షనర్లకు గుడ్‌న్యూస్..
- వారణాసిలో రూ.2,642 కోట్లతో రైల్-రోడ్ బ్రిడ్జి
- కేంద్ర క్యాబినెట్ కీలక నిర్ణయం
- రబీలో ఆరు పంటల కనీస మద్దతు ధర పెంపు..
- యూరియేతర ఎరువుల సబ్సిడీకి కేంద్రం ఆమోదం

-2లో



## బీసీలకు కవచం బీసీ రక్షణ చట్టం

- రాష్ట్ర మంత్రులు వెల్లడి
- బీసీ రక్షణ చట్టం విధివిధానాలపై మంత్రుల సమావేశం
- పాల్గొన్న 8 మంది బీసీ మంత్రులు, హోం మంత్రి అనిత అచ్చం నాయుడు సవితమ్మ కొల్లు రవీంద్ర

2

## కక్ష పూరితంగా వైసీపీ నాయకులపై తప్పుడు కేసులు

- ఢిల్లీ నుంచి గ్వాలియర్‌కు వెళ్లి తిరిగి వస్తుండగా తనకు నోటీసులివ్వడం దారుణం
- పోలీసు వ్యవస్థను చంద్రబాబు నిర్వీర్యం చేశారు
- వైసీపీ నాయకులపై పెడుతున్న కేసులపై న్యాయవ్యవస్థకు వెళుతాం
- తమకు న్యాయవ్యవస్థపై నమ్మకం ఉంది
- వైసీపీ నాయకుడు సజ్జల రామకృష్ణారెడ్డి

**అమరావతి**

ఏపీలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత కక్షపూరితంగా తప్పుడు కేసులు నమోదు చేయిస్తుందని వైసీపీ నాయకుడు సజ్జల రామకృష్ణారెడ్డి ఆరోపించారు. బుధవారం వైసీపీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. టీడీపీ కార్యాలయంపై దాడి కేసులో తన ప్రమేయం లేకున్నా చివరకు నా పేరును కేసులో నమోదు చేయించారని మండిపడ్డారు. తాను ఢిల్లీ నుంచి గ్వాలియర్‌కు వెళ్లి తిరిగి వస్తుండగా తనకు నోటీసులివ్వడం దారుణమన్నారు. పోలీసు వ్యవస్థను చంద్రబాబు నిర్వీర్యం చేశారని దుయ్యబట్టారు. వైసీపీ నాయకులపై పెడుతున్న కేసులపై న్యాయవ్యవస్థకు వెళుతామని, తమకు - మిగతా2లో



# ఏపీకి పొంచి ఉన్న భారీ వాయుగుండం!

-మొదటిపేజీ తరువాయి

కదులుతోంది. ఇది గురువారం పుదుచ్చేరి, నెల్లూరు మధ్య తీరాన్ని తాకవచ్చని వాతావరణ శాఖ తెలిపింది. తీరంవైపు దూసుకొస్తున్న దీని ప్రభావంతో నెల్లూరు, ప్రకాశం, వైఎస్సార్, చిత్తూరు జిల్లాల్లో ఆకస్మిక వరదలకు ఆస్కారముందని ఐఎండీ హెచ్చరించింది. బుధ, గురువారాల్లో రాష్ట్రవ్యాప్తంగా వర్షాలు కురుస్తాయని దక్షిణకోస్తా, రాయలసీమలో కొన్ని చోట్ల భారీ నుంచి అతిభారీ వర్షాలు, మిగిలినచోట్ల అక్కడక్కడ మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. గరిష్ఠంగా గంటకు 60 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తాయని విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. మచిలీపట్నం, నిజాంపట్నం పోర్టులకు మూడో నెంబర్ ప్రమాద హెచ్చరిక,
కృష్ణపట్నం పోర్టుకు మూడో నెంబరు ప్రమాద హెచ్చరిక, కాకినాడ, విశాఖ, గంగవరం పోర్టులకు ఒకటో నెంబర్ ప్రమాద హెచ్చరికను జారీ చేశారు.

ప్రభుత్వం అప్రమత్తం..

వాయుగుండం ప్రభావంతో ఉమ్మడి నెల్లూరు జిల్లాలోని పలుప్రాంతాల్లో కుంభవృష్టి కురుస్తోంది. రాత్రి నుంచి ఉరుములు మెరుపులుతో భారీ వర్షం పడుతోంది. కావలిలో 15 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది. జిల్లాలోని తీరప్రాంత మండలాల్లో గాలులు తీవ్రత పెరిగింది. పలు జిల్లాలో ఇవాళ కూడా విద్యాసంస్థలకు సెలవు ప్రకటించారు. విపత్తుల నిర్వహణ సంస్థ ముందస్తు జాగ్రత్తలు చేపట్టింది. జిల్లా కలెక్టరేట్ తో పాటు మండల, డివిజన్, జిల్లా స్థాయిలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశారు. నెల్లూరు జిల్లా తీర ప్రాంతాలైన కోట, చిల్లకూరు, వాకాడు, తడ మండలాల్లో అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. గూడూరు సబ్ కలెక్టర్ కార్యాలయంలో (ఎస్‌డీఆర్ఎఫ్) బృందాలను సిద్ధంగా ఉంచారు. నెల్లూరు నగరంలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి. అయ్యప్పగుడి సెంటర్, తల్పగిరి కాలనీ, రెవెన్యూ కాలనీ, చంద్రబాబు కాలనీ, వైఎస్సార్ కాలనీని ఇళ్లల్లో నీరు చేరడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. నగరంలోని పెన్నా బ్రిడ్జి సమీపంలో పడిన గండిని పూడ్చే పనిలో అధికారులు నిమగ్నమయ్యారు. తిరుపతి జిల్లాలో ఎడతెరిపిలేకుండా వర్షం కురుస్తోంది. నాయుడుపేట, సూళ్లూరుపేట పురపాలక సంఘాల పరిధిలో భారీ వర్షానికి వీధులు జలమయమయ్యాయి. సూళ్లూరుపేటలోని లోతట్టు ప్రాంతాల్లో ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ జోరు వర్షంలోనూ పర్యటించారు. స్థానికులను పునరావాస కేంద్రాలకు తరలించారు. తిరుమలలో ఎడతెరిపి లేకుండా పడుతున్న వర్షం వల్ల భక్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. భారీ వర్షాల నేపథ్యంలో వీఐపీ బ్రేక్ దర్శనాలను టీటీడీ రద్దు చేసింది. అన్నమయ్య జిల్లా వ్యాప్తంగా జోరుగా వర్షం పడుతోంది. ఇవాళ జిల్లాలో అతి భారీ వర్షాలు పడుతాయన్న హెచ్చరికలతో విద్యాసంస్థలకు సెలవు ప్రకటించారు. ప్రజలు అత్యవసర పనులు ఉంటే తప్ప బయటకు రావద్దని అధికారులు హెచ్చరించారు. లోతట్టు ప్రాంతాల్లో డ్రోన్లు వినియోగించి ఎప్పటికప్పుడు పరిస్థితిని అంచనా వేస్తున్నారు. కడప నగరంలో రాత్రి భారీగా వర్షం కురిసింది. రోడ్లన్నీ జలమయం అయ్యాయి. ఆర్టీసీ బస్టాండ్ ప్రాంగణం మొత్తం నీటితో నిండిపోవడంతో ప్రయాణికులు అవస్థలు పడుతున్నారు. భరత్ నగర్, అక్కయ్యపల్లి, శాస్త్రినగర్, గంజికుంట కాలనీ, అల్లూరి సీతారామరాజు నగర్, లోహియా నగర్ తదితర ప్రాంతాల్లోని రోడ్లపై వర్షపు నీరు ప్రవహించడంతో ప్రజలు అవస్థలు పడ్డారు. అనంతపురం జిల్లా వ్యాప్తంగా పలుచోట్ల భారీ వర్షం కురుస్తోంది. అనంతపురంలో రహదారులపై పలుచోట్ల రెండు అడుగుల మేర నీరు నిలిచింది. శ్రీ సత్యసాయి జిల్లాలోనూ పలుచోట్ల ఎడతెరిపిలేకుండా వర్షం పడుతోంది. వాగులు, వంకలు, నదీ పరివాహక ప్రాంతాల ప్రజలను జిల్లా యంత్రాంగం అప్రమత్తం చేసింది. రాష్ట్రంలో కురుస్తున్న వర్షాలపై హెూం, విపత్తు నిర్వహణ శాఖ మంత్రి అనిత వరుస సమీక్షలు నిర్వహించారు. తాడేపల్లిలోని విపత్తు నిర్వహణ సంస్థ కార్యాలయంలోనే ఉంటూ జిల్లా కలెక్టర్లకు ఎప్పటికపుడు ఆదేశాలిస్తున్నారు. తిరుపతి జిల్లాలో వంతెనలు, కాజ్‌వేలపై వరద నీటితో బస్సులు దారిమళ్లించారు. కొన్ని మార్గాల్లో ఆర్టీసీ బస్సు సర్వీసులను రద్దు చేశారు. నెల్లూరు జిల్లా తీర ప్రాంతాలనుకలెక్టర్ ఆనంద్ పరిశీలించారు. మరో 48 గంటలు ప్రజలు జాగ్రత్తగా ఉండాలని మత్స్యకారులకు సూచించారు.

**ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు, వైఎస్సార్ జిల్లాలకు ఆకస్మిక వరద హెచ్చరికలు**

నైరుతి బంగాళాఖాతంలో కొనసాగుతున్న వాయుగుండం ఉత్తర తమిళనాడు, దక్షిణ కోస్తాంధ్ర తీరాల వైపు దూసుకువస్తోంది. ప్రస్తుతం ఇది చెన్నైకి 280 కిలోమీటర్లు, నెల్లూరుకు 370 కిలోమీటర్ల దూరంలో కేంద్రీకృతమై ఉంది. వాయుగుండం పశ్చిమ వాయవ్య దిశగా 15 కిలోమీటర్ల వేగంతో కదులుతోంది. దీని ప్రభావంతో ఏపీ దక్షిణ కోస్తా, రాయలసీమ జిల్లాల్లో కొన్ని చోట్ల భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ వెల్లడించింది.

ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు, వైఎస్సార్ జిల్లాల్లో ఆకస్మికంగా వరదలు సంభవించే అవకాశం ఉందని హెచ్చరించింది. లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని స్పష్టం చేసింది. ముఖ్యంగా, పెన్నా నది పరీవాహక ప్రాంతాల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సూచించింది.

ఇప్పటికే సహాయక చర్యల కోసం జిల్లాల్లో 5 ఎస్డీఆర్ఎఫ్ బృందాలు, 2 ఎన్డీఆర్ఎఫ్ బృందాలు రంగంలోకి దిగినట్టు ప్రభుత్వం వెల్లడించింది. అవసరమైన చోట పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేసినట్టు తెలిపింది.

# పారిశ్రామికాభివృద్ధి పాలసీ 4.0కు కేబినెట్ ఆమోదం

-మొదటిపేజీ తరువాయి

పరిశ్రమలను ప్రోత్సహించేలా కొత్తపాలసీపై చర్చ జరిగింది. మల్లవెల్లి పారిశ్రామిక పార్కులో 349 మందికి భూ కేటాయింపులపై సమావేశంలో కీలక నిర్ణయం తీసుకున్నారు. డ్రగ్స్ నియంత్రణ, ధరల నియంత్రణపై మంత్రుల కమిటీల నియామకం, ఉద్యోగాల కల్పనపై మంత్రుల కమిటీ నియామకంపై చర్చ జరిగింది. రాష్ట్రంలో పారిశ్రామిక పార్కుల ఏర్పాటు నూతన పాలసీకి కేబినెట్ ఆమోదం తెలిపింది. బుధవారం రాష్ట్ర సచివాలయంలో సీఎం చంద్రబాబు నాయుడు అధ్యక్షతన కేబినెట్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కేబినెట్ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఇందులో భాగంగానే ఆంధ్రప్రదేశ్ ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ పాలసీ రూపకల్పనకు ఆమోదం. ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ పాలసీ 4.0 (2024 – 2029) ఆమోదం. ఆంధ్రప్రదేశ్ ఫుడ్ ప్రాసెసింగ్ పాలసీ 4.0 (2024 –2029) ఆమోదం. ఆంధ్రప్రదేశ్ ఎంఎస్ఎంఈ ఎంట్రప్రెన్యూర్ డెవలప్‌మెంట్ పాలసీ 4.0 (2024 – 2029) ఆమోదం. 'ప్లగ్ అండ్ ప్లే' ఇండస్ట్రియల్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ 4.0 (2024–29)తో ఇండస్ట్రియల్ పార్కుల ఏర్పాటుకు సంబంధించి నూతన పాలసీకి ఆమోదం.

ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రానిక్స్ పాలసీ 4.0 (2024 – 2029) కి ఆమోదం. కృష్ణా జిల్లా మల్లవల్లిలోని ఇండస్ట్రియల్ పార్కుకు సంబంధించిన కొన్ని సమస్యలపై ఏపీఐఐసీ ప్రతిపాదించిన ప్రణాళికకు ఆమోదం. దాదాపు 150 ఎకరాల్లో అందుబాటులో ఉన్న ప్లాట్లను 349 మంది కేటాయింపుదారులకు తిరిగి కేటాయించడంతో పాటు లేఅవుట్‌ను క్రమబద్ధీకరించడం జరుగుతుంది. అదేవిధంగా ఇండస్ట్రియల్ పార్కులో ప్లాట్ల రేట్లపై కేటాయింపుదారుల అభ్యర్థనను పరిగణలోకి తీసుకుంటూ ప్రభుత్వం గతంలో జారీచేసిన జీవో ప్రకారం నిర్ణయించిన రేటు ఎకరం రూ.16.50 లక్షలకు కేటాయించాలని చేసిన ప్రతిపాదనకు మంత్రిమండలి ఆమోదం తెలిపింది. స్పెషల్ అసిస్టెన్స్ టు స్టేట్స్ ఫర్ కేపిటల్ ఇన్వెస్ట్ మెంట్ పథకం కింద మల్లవల్లిలో మౌలిక సదుపాయాల కల్పన పనులకుగాను రూ.1,000 కోట్ల రుణానికి ప్రభుత్వ హ్యాండ్ హెూల్డింగ్ కు



ఏపీఐఐసీ చేసిన ప్రతిపాదనకు మంత్రిమండలి ఆమోదం తెలిపింది. 11. 20 లక్షల ఉద్యోగాలు కల్పించేందుకై మంత్రుల బృందాన్ని ( క్యాబినెట్ సబ్ కమిటీ) ఏర్పాటు చేసేందుకు చేసిన ప్రతిపాదనకు మంత్రిమండలి ఆమోదం. ధరల పర్యవేక్షణ, నియంత్రణ , మార్కెట్ లో జోక్యంపై మంత్రుల బృందాన్ని ఏర్పాటు చేసేందుకు చేసిన ప్రతిపాదనకు రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెలిపింది. రాష్ట్రంలో మాదక ద్రవ్యాలు, డ్రగ్స్, అక్రమ మద్యం, బాధితుల పునరావాసం వంటి తదితర అంశాలపై అధ్యయనం చేయడంతో పాటు సిఫార్సులు చేసేందుకు మంత్రుల బృందాన్ని ఏర్పాటు చేయాలనే ప్రతిపాదనకు రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెలిపింది. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు వంద రోజుల్లోగా ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేసేందుకు గంజాయి, డ్రగ్స్ నిర్మూలనపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించింది. రాష్ట్రంలో మాదకద్రవ్యాల అక్రమ రవాణా, మాదకద్రవ్యాల వాడకం కేసులు పెరుగుతున్న నేపథ్యంలో,ఆంధ్రప్రదేశ్ యాంటీ నార్కోటిక్స్ టాస్క్ ఫోర్స్ (ఏపీ ఏఎన్టీఎఫ్) ప్రధాన కార్యాలయాన్ని అమరావతిలో ఏర్పాటు చేయడంతో పాటు 26 జిల్లాల్లో నార్కోటిక్స్ పోలీసు బృందాలు ఏర్పాటుకు చేసే ప్రతిపాదన రాష్ట్ర మంత్రిమండలి ఆమోదం తెలిపింది. ఇందులో భాగంగా ఏపీ హైకోర్టు ఆధ్వర్యంలో జిల్లాల్లో 5 ప్రత్యేక కోర్టులు లేదా 5 ఫాస్ట్ ట్రాక్ కోర్టులు ఏర్పాటుకు చర్యలు. చెత్త పన్ను రద్దుకు కేబినెట్ తీర్మానం. గ్రామీణ, పంచాయితీ, పట్టణ రహదారుల పై ఎక్కడా గుంతలు లేకుండా ఉండే విధంగా గత క్యాబినెట్ లో తీసుకున్న నిర్ణయాలకు అనుగుణంగా రహదారుల మరమ్మత్తులకు చేపట్టిన పనుల ప్రగతిని తెలిపే స్టేటస్ నోట్ కు రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెల్పింది. గుంతల రహిత రహదారుల రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ ను మార్చాలనే తక్షణ లక్ష్యాన్ని సాధించేందుకు రాష్ట్రంలో దెబ్బతిన్న రోడ్లన్నింటినీ యుద్ధప్రాతిపదికన మరమ్మత్తు పనులు చేపట్టాలని నిర్ణయించారు.

# తెరచాటు ప్రయత్నాల్లో లాబీయిస్టులు

**విజయవాడ :** ఏపీలో అనూహ్యంగా కొందరు మద్యం షాపులు దక్కించుకున్నారు. లక్కీ డ్రా లో షాపులు పొందిన వారు ఉన్నారు. చాలామంది వందలాది దరఖాస్తులు వేశారు. కానీ వారికి చుక్కెదురు అయింది. అదే సమయంలో ఈ వ్యాపారంతో సంబంధం లేని వారు లాటరీలో షాపులను సొంతం చేసుకున్నారు. అటువంటి వారిపై ఇప్పుడు ఒత్తిడి పెరుగుతోంది. సిండికేట్ లు రకరకాల ప్రలోభాలకు దిగుతున్నారు. బంపర్ ఆఫర్ ఇస్తున్నారు. షాపు నిర్వహణకు 40 లక్షల రూపాయలు ఖర్చు చేయాల్సి ఉంటుంది అని.. అదే షాపులు మాకు అప్పగిస్తే కోటి రూపాయల నుంచి..కోటి 20 లక్షల వరకు ఇస్తామని చెబుతున్నారు. అలాగే గుడ్ విల్ కింద నెలకు 15 వేల వరకు అందిస్తామని హామీ ఇస్తున్నారు. దీంతో షాపులు దక్కించుకున్న వారిలో ఒక రకమైన ఆలోచన కనిపిస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా 3396 మద్యం దుకాణాలను ప్రభుత్వం ఏర్పాటు చేయనుంది. ఈనెల ఒకటి నుంచి ప్రైవేటు వ్యక్తుల నుంచి దరఖాస్తులు ఆహ్వానించింది. ఈ మేరకు నిన్న లక్కీ లాటరీ ప్రక్రియ కూడా పూర్తయింది. అయితే ఈసారి ఈ వ్యాపారంతో సంబంధం లేని వారు సైతం పెద్ద ఎత్తున దరఖాస్తులు చేసుకున్నారు. మరోవైపు సిండికేట్లు వందలాది దరఖాస్తులు దాఖలు చేశాయి. కానీ వారు అనుకున్న స్థాయిలో షాపులు దక్కలేదు. అయితే చాలామంది సామాన్యులకు ఈసారి లక్కీ లాటరీలో షాపులు వచ్చాయి. అటువంటి వారికి ఇప్పుడు ప్రలోభ పెడుతున్నట్లు తెలుస్తోంది. అయితే ఈసారి మహిళలకు 10 శాతం షాపులను రిజర్వ్ చేశారు. 300కు పైగా షాపులను మహిళలు దక్కించుకున్నారు. ఒకరు ఎన్ని దరఖాస్తులు అయినా చేసుకోవచ్చని వెసులుబాటు కల్పించిన సంగతి తెలిసిందే. దీంతో చాలామంది సిండికేట్ లుగా మారి వందలాది దరఖాస్తులు చేసుకున్నారు. కానీ వారికి అనుకున్న స్థాయిలో షాపులు దక్కలేదు. కోట్లాది రూపాయలు ఖర్చు పెట్టి వందలాది దరఖాస్తులు చేసుకుంటే.. 10 సంఖ్యలోపే షాపులు దక్కాయి. అందుకే ఇప్పుడు లాటరీలో షాపులు దక్కించుకున్న వారిపై



సిండికేట్లు ప్రభావం చూపిస్తున్నట్లు తెలుస్తోంది. అయితే కొన్ని జిల్లాల్లో అధికార పార్టీ ఎమ్మెల్యేలు సిండికేట్ల రూపంలో ఒత్తిడి చేస్తున్నట్లు ప్రచారం సాగుతోంది. షాపులో పెట్టుబడి పెట్టకుండా 20 శాతం వాటాలను డిమాండ్ చేస్తున్నట్లు టాక్ నడుస్తోంది. మరోవైపు సిండికేట్ వ్యాపారుల సైతం స్థానిక ఎమ్మెల్యేలను భాగస్వామ్యం చేసినట్లు తెలుస్తోంది. అయితే సిండికేట్లకు అనుకున్న స్థాయిలో షాపులు రాకపోవడంతో.. షాపులు దక్కించుకున్న సామాన్యులపై పడుతున్నట్లు సమాచారం. ఇప్పటికే కొంతమంది మెత్తబడుతున్నట్లు తెలుస్తోంది. రెండు లక్షల పెట్టుబడికి కోటి 20 లక్షల వరకు లాభం వస్తుండడంతో.. షాపుల నిర్వహణ ఎందుకులే అంటూ కొంతమంది పక్కకు తప్పుకున్నట్లు సమాచారం. మొత్తానికి అయితే మద్యం షాపుల పుణ్యమా అని సాధారణ వ్యక్తులు సైతం కోటీశ్వరులుగా మారుతున్నారు. ఒక్కసారిగా జాక్ పాట్ కొడుతున్నారు.

## కక్ష పూరితంగా వైసీపీ నాయకులపై తప్పుడు కేసులు

-మొదటిపేజీ తరువాయి

న్యాయవ్యవస్థపై నమ్మకం ఉందని పేర్కొన్నారు. ఏపీలో ప్రభుత్వం అనేది ఉందా ? అరాచకానికి ఒక హద్దు ఉండదా అంటూ అనుమానం వ్యక్తం చేశారు.

రాష్ట్రంలో ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వం లేదని అన్నారు. పాలన ఇష్టారీతిన కొనసాగుతుందని ఆరోపించారు. కూటమి నాయకులు ఆధారాలు లేకుండా ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో స్కాం జరిగిందని ఈడీ గుర్తించి ఆస్తుల అటాచ్‌మెంట్ చేసిందని తెలిపారు. ఈ కేసులో చంద్రబాబు ప్రమేయం ఉందని ఈడీ భావిస్తుందని అన్నారు.

నాడు చంద్రబాబును జగన్ కక్షపూరితంగా అరెస్టు చేయలేదని, విచారణ జరిపిన తరువాత అరెస్టు చేశారని ఆరోపించారు. తప్పుడు కేసులు పెట్టి వైఎస్ జగన్‌ను ఇరికించాలని, ప్రత్యర్థులను భయభ్రాంతులను చేయాలి, వైసీపీని పూర్తిగా నాశనం చేయాలనే ఉద్దేశంతో కుట్రలు పన్నుతున్నారని మండిపడ్డారు.

## మంత్రులకు వార్నింగ్..

-మొదటిపేజీ తరువాయి

చంద్రబాబు నాయుడు మంత్రులకు స్పష్టంచేశారు. ప్రభుత్వం ఉచిత ఇసుక విధానాన్ని ప్రవేశపెట్టినా ఇసుక పొందడంలో ఇబ్బందులు పడటంతో పాటు ఎక్కువ మొత్తంలో ఖర్చు చేయాల్సి వస్తుందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్న నేపథ్యంలో మంత్రమండలి సమావేశంలో చంద్రబాబు ఇసుక విషయంలో సీరియస్ అయినట్లు తెలుస్తోంది. సామాన్య, మధ్య తరగతి ప్రజలకు ఇసుకను అందుబాటులో ఉంచడంతో పాటు ఇంటి నిర్మాణంలో ఇసుక కొనుగోలు భారం కాకూడదనే ఉద్దేశంతో ప్రభుత్వం ఉచిత ఇసుక విధానాన్ని ప్రవేశపెడితే కొందరు దళారులు సామాన్య ప్రజలకు ఇసుకను భారంగా మార్చడంపై చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేసినట్లు సమాచారం. ఉచిత ఇసుక విధానంలో నిర్లక్ష్యాన్ని ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించబోనని, వెంటనే మార్పు రావాలని చంద్రబాబు ఆదేశించారు.

**పది రోజుల్లో..**

ఉచిత ఇసుక విధానంలో నిర్లక్ష్యాన్ని ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించబోనని, వెంటనే మార్పు రావాలని చంద్రబాబు ఆదేశించారు. పది రోజుల్లో మార్పు కనిపించాలని, నిజమైన లబ్ధిదారుడికి ఉచిత ఇసుక పథకంతో ప్రయోజనం కలగాలని సీఎం పేర్కొన్నారు. ఇసుక రాష్ట్రం లో విరివిగా దొరకాలని, అన్ని అడ్డంకులు తొలగించి సామాన్య ప్రజలకు ఉచిత ఇసుక అందించి తీరాలని చంద్రబాబు స్పష్టం చేశారు.

ఉచిత ఇసుక విషయంలో

ఆంధ్రప్రదేశ్‌లో ఉచిత ఇసుక విధానాన్ని ప్రతిష్ఠంగా అమలు చేయాలని సీఎం చంద్రబాబు లక్ష్యంగా పెట్టుకున్నారు. దీనిలో భాగంగా ఇసుక రీచ్‌ల నిర్వహణను ప్రైవేటు ఏజెన్సీలకు అప్పగించాలనే ప్రతిపాదనకు ప్రభుత్వం ఇటీవల ఆమోదం తెలిపింది. ఉచిత రీచ్‌లకు అదనంగా ప్రైవేటు రీచ్‌లనూ ప్రవేశపెట్టాలని నిర్ణయించింది. పేరు ఏదైనా... ప్రజలకు అవసరమైన ఇసుక, వారికి ఆమోదయోగ్యమైన ధరతో అందించడమే లక్ష్యంగా చర్యలు తీసుకుంది. అక్టోబర్ 11వ తేదీన ముఖ్యమంత్రి చంద్రబాబు వద్ద ఇసుకపై సమీక్షించారు. ఈ సందర్భంగా గనుల శాఖ అధికారులు పలు ప్రతిపాదనలను సీఎం ముందుంచిన విషయం తెలిసిందే. రీచ్‌లను ప్రైవేటు ఏజెన్సీలకు అప్పగించడం వల్ల ఇసుక స్టాక్ పాయింట్ల పరిశీలన, నిరంతర, సరఫరా పర్యవేక్షణ సులభతరం అవుతుందని అధికారులు కోరగా.. ఇసుక సరఫరా ధరను జిల్లా ఇసుక కమిటీలే నిర్ణయించేలా చర్యలు తీసుకోవాలని, అక్రమాలకు తావులేకుండా చూసుకోవాలని సీఎం సూచించారు. నిరంతర నిఘా, పర్యవేక్ష ణ ఉండేలా చర్యలు తీసుకోవాలని సీఎం ఆదేశించారు. ఇసుక రీచ్‌ల నిర్వహణకు జిల్లాల వారీగా టెండర్ల ద్వారా ప్రైవేటు ఏజెన్సీలను ఎంపిక చేయనున్నట్లు తెలిసింది. ఇసుక లభ్యతను పెంచేందుకు ప్రైవేటు రీచ్‌లను ప్రారంభించాలని గనుల శాఖ ప్రతిపాదించింది. దీని ప్రకారం ప్రైవేటు వ్యక్తులు, సంస్థలు, ఏజెన్సీలు గనుల శాఖ నుంచి అనుమతి తీసుకొని సొంతంగా రీచ్‌లను ప్రారంభించి ఇసుక తవ్వకాలు చేపడతారు. ఉచిత ఇసుక పాలసీలో భాగంగా ప్రస్తుతం ఇసుక రీచ్‌లు గనుల శాఖ నియంత్రణలో ఉన్నాయి. వర్షాకాలం కావడంతో రీచ్‌ల్లో తవ్వకాలు చేపట్టడం లేదు. త్వరలో తవ్వకాలు ప్రారంభించినప్పటికీ డిమాండ్‌కు సరిపడేంతగా ఇసుక అందుబాటులోకి రాదనే ఉద్దేశంతో ప్రైవేటు రీచ్‌ల ప్రతిపాదన తెస్తున్నట్లు గనుల శాఖ అధికారులు వివరించారు.

## బీసీలకు కవచం బీసీ రక్షణ చట్టం

అమరావతి

రాష్ట్రంలో వెనుకబడిన తరగతులు గౌరవప్రదమైన జీవనం అందించడమే లక్ష్యంగా బీసీ రక్షణ చట్టం రూపొందిస్తున్నట్లు ఆ సామాజిక వర్గానికి మంత్రులు స్పష్టం చేశారు. ఈ చట్టం రాష్ట్రంలో వెనుకబడిన తరగతులకు రక్షణ కవచంలాంటిదని అభిప్రాయపడ్డారు. గత ఎన్నికల ముందు ఇచ్చిన హామీలకు కట్టుబడుతూ, బీసీ డిక్లరేషన్ లో పేర్కొన్నఅన్ని అంశాలనూ సీఎం చంద్రబాబు అమలు చేయడానికి కృతనిశ్చయంతో ఉన్నారని వారు స్పష్టం చేశారు. బుధవారం అమరావతిలోని రాష్ట్ర సచివాలయంలో మూడో బ్లాక్ లో నిర్వహించిన బీసీ రక్షణ చట్టం విధివి ధానాల రూపకల్పనపై నిర్వహించిన తొలి సమావేశంలో 8 మంది రాష్ట్ర మంత్రులు అచ్చెన్నాయుడు, కొల్లు రవీంద్ర, ఎస్.సవిత, అనగాని సత్యప్రసాద్, కొలుసు పార్థసారథి, సత్యకుమార్ యాదవ్, వాసంశెట్టి సుభాష్, కొండపల్లి శ్రీనివాస్ సహా హెూంమంత్రి అనిత పాల్గొన్నారు. ముందుగా బీసీ రక్షణ చట్టం ఆవశ్యకతను రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత...మంత్రులకు వివరించారు. జగన్ హయాంలో రాష్ట్రంలో బీసీల ఆస్తులకు, ప్రాణాలకు రక్షణ కరవైందన్నారు. ఓటు బ్యాంకు రాజకీయాలకు బలైపోతున్న బీసీల దుస్థితిని మీ కోసం బస్సు యాత్రలో సీఎం చంద్రబాబునాయుడు, యువగళం పాదయాత్రలో మంత్రి నారా లోకేశ్ స్వయంగా పరిశీలించారన్నారు. బీసీలను ఆదుకోవాలని నిర్ణయించి... బీసీ డిక్లరేషన్ సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ ప్రకటించారన్నారు. టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే డిక్లరేషన్ లో పేర్కొన్న అంశాలను అమలు చేస్తామని అప్పట్లో హామీ ఇచ్చారన్నారు. ఇచ్చిన హామీలకు కట్టుబడుతూ, సీఎం చంద్రబాబు చర్యలు చేపట్టారన్నారు. ఇటీవలే చట్టసభల్లో బీసీలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించాలని కేబినెట్ లో తీర్మానం చేసి కేంద్రానికి సిఫార్సు చేశారన్నారు. ఆదరణ వంటి పథకాలను అమలుకు నిర్ణయం తీసుకున్నారని మంత్రి సవిత తెలిపారు. ఇదే సమయంలో బీసీ రక్షణ చట్టం విధివిధానాల రూపకల్పనకు చర్యలు చేపట్టారన్నారు. ఇందులో భాగంగానే బీసీ మంత్రులతో సమావేశం నిర్వహిస్తున్నామని ఆమె తెలిపారు. కులపరంగా, వ్యక్తిగతంగా దూషించిన చర్యలు తీసుకునేలా చట్టం రూపొందిస్తున్నామన్నారు. ఏపీలో అమలు చేయబోయే బీసీ రక్షణ చట్టం దేశంలోనే తొలిసారని మంత్రి అభిప్రాయపడ్డారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు మాట్లాడుతూ, బీసీ చట్టం రూప కల్పనలో న్యాయ నిపుణులు, రాష్ట్ర న్యాయ శాఖ కార్యదర్శి సలహాలు, సూచనలు తీసుకోవాలన్నారు. రాష్ట్ర సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధి మాట్లాడుతూ, చట్టాన్ని పకడ్బందీగా రూపొందించాలన్నారు. ఇందుకోసం ఇతర చట్టాలను అధ్యయనం చేయాలన్నారు. మంత్రి కొల్లురవీంద్ర మాట్లాడుతూ, జగన్ హయాంలో బీసీలపై జరిగిన దాడులను చూసి. వెనుకబడిన తరగతుల రక్షణకు ప్రత్యేక చట్టం రూపొందించాలని సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ నిర్ణయం తీసుకున్నారన్నారు. చట్టం రూపకల్పనలో సెక్షన్లు, ఇతర అంశాలను క్షుణ్ణంగా పరిశీలించి రూపొందించాలన్నారు. రాష్ట్ర రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్ మాట్లాడుతూ, ఇతర రాష్ట్రాల్లో బీసీల రక్షణకు తీసుకుంటున్న చర్యలను పరిశీలించి, చట్టం రూపకల్పనలో వినియోగించాలన్నారు. మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ, చట్టం బీసీలకు రక్షణ కవచంలా ఉండాలన్నారు. మంత్రులు కొండపల్లి శ్రీనివాస్, వాసంశెట్టి సుభాష్ మాట్లాడుతూ, బీసీ రక్షణ చట్టం రూపకల్పనలో మరిన్ని పర్యాయాలు సమావేశాలు నిర్వహించాలన్నారు. అంతకు ముందు బీసీ సంక్షేమ శాఖ కార్యదర్శి పోలా భాస్కర్ మాట్లాడుతూ, బీసీల్లో ఎన్ని ఉప కులాలు ఉన్నాయి..వాటికి రిజర్వేషన్ల అమలు తీరుతెన్నులను వివరించారు. బీసీ రక్షణ చట్టంతో బీసీల్లో తీవ్రంగా వెనుబడిన కులాలకు మేలు కలుగుతుందన్నారు. వచ్చే సమావేశంలో న్యాయ నిపుణులు సలహాలు తీసుకుని పూర్తి వివరాలతో హాజరుకావాలని బీసీ సంక్షేమ అధికారులకు మంత్రులు స్పష్టంచేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఎంజేపీ గురుకుల పాఠశాలల కార్యదర్శి కృష్ణమోహన్, రాష్ట్ర బీసీ కమిషన్ సభ్యులు మాధవీలత, ఇతర అధికారులు పాల్గొన్నారు.

షణ్ముఖ వెలుగు
ePaper
www.shanmukhavelugu.com
3 | 17.10.24 గురువారం

షణ్ముఖ వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక
ప్రకాశం



# ఫోన్ చేస్తే సమస్యను పరిష్కరించాలి

## జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, అక్టోబర్ 16)

కంట్రోల్ రూముకు ఫోన్ చేసిన ప్రతి ఒక్కరి సమస్యను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా స్పష్టం చేశారు. బుధవారం ఆమె కలెక్టరేట్లోని జిల్లా స్థాయి కంట్రోల్ రూమును ఆకస్మికంగా తనిఖీ చేశారు. అప్పటివరకు వచ్చిన ఫోన్ కాల్స్ వివరాలను సిబ్బంది నమోదు చేసిన తీరును పరిశీలించారు. ఫిర్యాదులను (తరువాయి 4లో...)

# ప్రభుత్వ వైద్యులా మజాకా

నిర్లక్ష్యం వహిస్తున్నా పట్టించుకోని ఉన్నతాధికారులు
ఇబ్బందులు పడుతున్న రోగులు
ఇదీ మార్కాపురం ఏరియా జిల్లా వైద్యశాల దుస్థితి
6 గంటలుగా విద్యుత్ లేకపోతే ఇంత నిర్లక్ష్యమా
జనరేటర్ ఉన్నా ఎందుకు ఉపయోగించలేదన్న సబ్ కలెక్టర్
ఆసుపత్రికి సంబంధం లేని వ్యక్తులు ఐసియూలో ఎందుకున్నారని ప్రశ్న
కినుకు వహించిన ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది
ఆసుపత్రి నిర్వహణపై ఆగ్రహించిన సబ్ కలెక్టర్

(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, అక్టోబర్ 16)

ఆసుపత్రులు రోగులకు దేవాలయాలు...కాని మార్కాపురం సర్వజన ప్రభుత్వ ఆసుపత్రి మాత్రం అందుకు పూర్తి భిన్నంగా వ్యవహరిస్తుంది. ఆసుపత్రికి సంబంధం లేని వ్యక్తులకు ఐసీయులో చల్లటి నీడనిస్తున్నారు. బుధవారం ఏకంగా 6 గంటల పాటు విద్యుత్ లేకపోయినా మాకేం కాదులే అన్నట్లుగా ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది వ్యవహరించారంటే వారి పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. ప్రభుత్వం మారినా అధికారుల తీరు మాత్రం ఏ మాత్రం మారడం లేదు. కుక్క తోక వంకర అన్న సామెతగానే సాగుతుంది. వైద్యులు వారి సొంత ఆసుపత్రుల్లో గాని, వారి ఇళ్లల్లో గాని గంట సేపు విద్యుత్ లేకపోతే నానా యాగి చేస్తారు. అలాంటిది ప్రభుత్వ ఆసుపత్రిలో 6 గంటల పాటు విద్యుత్ లేకపోయినా నిమ్మకునీరెత్తినట్లు వ్యవహరించారంటే వారికి రోగుల పట్ల ఉన్న శ్రద్ధ ఏమిటనేది తెలుస్తుంది. ఇకనైనా అధికారులు మత్తు వదిలించుకుని ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు (తరువాయి 4లో...)



# వెలిగొండ ప్రాజెక్టు సందర్శిస్తా

వారి సమస్యల పట్ల చర్చిస్తా
ప్రాజెక్టు పూర్తిస్థాయి నిర్మాణానికి తగిన నిధులు అందించేందుకు కృషి చేస్తాం
సిపిఐ బృందానికి ఇరిగేషన్ శాఖ మంత్రి రామానాయుడు హామీ
సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ నేతృత్వంలో
వెలుగొండ ప్రాజెక్ట్ సమస్యలపై మంత్రిని కలిసిన సిపిఐ బృందం



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, అక్టోబర్ 16)

పూల సుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్టును త్వరలో సందర్శిస్తానని, నిర్వాసితులతో నేరుగా మాట్లాడి, వెలుగొండ ప్రాజెక్టు పూర్తిస్థాయి నిర్మాణానికి తగిన నిధులు కేటాయించేందుకు కృషి చేస్తానని సిపిఐ బృందానికి ఇరిగేషన్ శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు హామీ ఇచ్చారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కే రామకృష్ణ ఆధ్వర్యంలో గెలుగొండ ప్రాజెక్టు నిర్మాణానికి పూర్తిస్థాయిలో నిధులు కేటాయించాలని కోరుతూ సిపిఐ బృందం బుధవారం విజయవాడ లోని ఇరిగేషన్ శాఖ కార్యాలయంలో ఇరిగేషన్ శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కే రామకృష్ణ మాట్లాడుతూ పూల సుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్టు పూర్తయితే ప్రకాశం, నెల్లూరు, కడప జిల్లాలోని 36 మండలాలకు కరువు తిరిగే అవకాశం ఉందన్నారు. అలాగే పది లక్షల మంది ప్రజానీకానికి తాగునీరు సమస్య పరిష్కారమవుతుందన్నారు. 1996లో నాటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశారన్నారు. గడిచిన 28 సంవత్సరాల్లో 80% ప్రాజెక్టు నిర్మాణం పనులు పూర్తయ్యాయన్నారు.ఇంకా 2 వ టెన్నల్ లో ఐదు కిలోమీటర్ల పొడవు లైనింగ్ వర్క్బ నిలిచిపోయాయి అన్నారు. రెండవ టెన్నల్ లో రిజర్వాయర్ నుండి నీరు వచ్చే నీరు వచ్చి కెనాల్ కు 5 కిలోమీటర్ల లైనింగ్ వర్క్ అసంపూర్తిగా ఉందన్నారు. దీని నిర్మాణం పూర్తికి రూ. 800 కోట్లు అవసరం అవుతున్నట్లు ఇంజనీరింగ్ అధికారులు పేర్కొన్నట్లు తెలిపారు. అలాగే 11 ముంపు గ్రామాలనుండి 7500 మంది నిర్వాసితులు ఉన్నట్లు ప్రభుత్వం గుర్తించింది అన్నారు. ఆర్ అండ్ ఆర్ పై నిర్వాసితులకు చెల్లించేందుకు రూ. 1000 కోట్లు అవసరం (తరువాయి 4లో...)

# ఘనంగా శిద్దా సుధీర్ కుమార్ జన్మదిన వేడుకలు



(షణ్ముఖ వెలుగు, చీమకుర్తి, అక్టోబర్ 16)

యువ పారిశ్రామిక వేత్త శిద్దా సుధీర్ కుమార్ పుట్టినరోజు వేడుకలు చీమకుర్తి, దర్శి పట్టణంలో అభిమానులు శిద్దా యూత్ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. దర్శి నగరంలో పొదిలి రోడ్ సాయిబాబా ఆలయంలో అభిమానులు పూజలు నిర్వహించారు. అనంతరం షిర్డీ సాయిబాబా ఆశ్రమంలో కేక్ కటింగ్, వృద్ధులకు అన్నదానం తరువాత శ్రీ వెంకట రమణ ఆశ్రమంలో కేక్ కటింగ్, అన్నదానం నిర్వహించారు. చీమకుర్తి, గుంటిగంగ ఆలయం వృద్ధాశ్రమంలో ఏ గిరి ఆధ్వర్యంలో యువ నాయకులు శిద్దా సుధీర్ కుమార్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గుంటిగంగ వృద్ధాశ్రమంలో వృద్ధులకు అన్నదానం, పాలెం ప్రభుత్వ పాఠశాలలో మొక్కలు నాటడం కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏ గిరి, కాట్రగడ్డ రమణయ్య, బొమ్మిశెట్టి కిరణ్ కుమార్, కందిమళ్ళ గంగాధరరావు, గ్రంధి శ్రీహరి, (తరువాయి 4లో...)



## ప్రభుత్వ వైద్యులా మజాకా





అందాల్సిన వైద్య సేవలు, ఇతర సేవలు సక్రమంగా అందించేలా ఉన్నతాధికారులు చర్యలు చేపట్టాలి.

మార్కాపురం సర్వజన ప్రభుత్వ ఆసుపత్రిని సబ్ కలెక్టర్ వెంకట్ త్రివినాథ్ బుధవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ తనిఖీలో ఆసుపత్రిలో వైద్యులు, సిబ్బంది అలసత్వ తీరు బయటపడింది. వివరాల్లోకి వెళితే గత నాలుగు రోజులుగా కురుస్తున్న అకాల వర్షం వల్ల బుధవారం హాస్పటల్లో ఉదయం నుంచి కరెంటు లేకపోవడంతో రోగులు ఇబ్బంది పడుతున్నారు. అయితే ఈ విషయం తెలిసినా ఆసుపత్రి సూపరింటెండెంట్, మేనేజ్మెంట్ పట్టించుకోకపోవడం పై సబ్ కలెక్టర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. 6 గంటలుగా విద్యుత్ లేకపోవడంతో బాలింతలు, పసిపిల్లలు, రోగులు ఇబ్బందులు పడతారో లేరో అనే కనీసం జ్ఞానం లేకుండా ఎలా ప్రవర్తించారంటూ వారి పై ఆయన తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఆసుపత్రిలో జనరేటర్ ఉండి కూడా ఎందుకు ఉపయోగించ లేదని ఆసుపత్రి సిబ్బంది పై ఆగ్రహం వ్యక్తం చేశారు. చిన్నారులు ఉండాల్సిన ఐసియులో ఆస్పత్రికి సంబంధం లేని వ్యక్తులు రాత్రి పూట ఉండటం, నిద్రించడం పై సూపరింటెండెంట్, వైద్యులను సబ్ కలెక్టర్ ఆరా తీశారు. అదే విధంగా కురుస్తున్న అకాల వర్షంతో రోడ్లన్నీ హాస్పిటల్ చుట్టూ జలమయమై ఉండటంతో కనీసం బ్లీచింగ్ చల్లే వారే లేరా అని మండపడ్డారు. హాస్పిటల్లో బాలింతలు, చిన్నారులు ఉదయం నుంచి నానా అవస్థలు పడుతున్నా కనీస బాధ్యత లేకుండా హాస్పటల్లో డాక్టర్లు వ్యవహరిస్తున్నారని రోగులు తెలిపారు. ఎవరికి వారే యమునా తీరే అన్నట్టు పట్టినట్టు వ్యవహరిస్తున్నారని తెలిపారు. ఉన్నతాధికారులు హాస్పిటల్ అధికారులు, వైద్యులు, సిబ్బంది పై చర్యలు తీసుకోవాలని సబ్ కలెక్టర్‌కు మొర పెట్టుకున్నారు.

## ఘనంగా శిద్దా సుధీర్ కుమార్ జన్మదిన వేడుకలు

మాజీ మున్సిపల్ చైర్మన్ కౌతారపు రాఘవ, అశోక్, దర్శి ప్రాంతం నుంచి మండాది సుబ్బారావు, బొగ్గవరపు సుబ్బారావు, అచ్చునాల కోటి, కంచర్ల శ్రీనుబాబు, కాటేపల్లి వీర, గోనుగుంట శ్రీనివాస్, అనిల్, అజయ్, రవి, లోకేష్, కొండముత్తుకూరి చిరంజీవి, తదితరులు పాల్గొన్నారు.











## వెలిగొండ ప్రాజెక్టు సందర్శిస్తా

అవుతాయని ఈ పాట వెక్కి ప్రభుత్వ అధికారులు గుర్తించారు అన్నారు.గత వైసిపి ప్రభుత్వాల అధికారంలో ప్రాజెక్టు నిర్లక్ష్యానికి గురైంది అన్నారు. 251 లో శ్రీశైలం ప్రాజెక్టు నీరు మొదటి టెన్నల్ ద్వారా రిజర్వాయర్ లీకేజీ నీరు ప్రకాశం జిల్లాకు తాకిందన్నారు. అన్ని రాజకీయ పార్టీలు మొదటి టెన్నల్ ద్వారా రిజర్వాయర్ కు నీళ్లు విడుదల చేయాలని డిమాండ్ చేశారు అన్నారు. అలాగే ఏడాది నాగార్జునసాగర్ కుడి కాలవ ద్వారా కేవలం ఆరుతడి పంటల కు మాత్రమే నీరు అందిస్తామని ప్రభుత్వం ప్రకటించింది అన్నారు. ప్రభుత్వం వెంటనే తన నిర్ణయాన్ని వెనక్కి తీసుకొని ప్రకాశం జిల్లా చివరి భూముల వరకు పూర్తిస్థాయిలో సాగునీరు ఇవ్వాలని డిమాండ్ చేశారు. దీనికి స్పందించిన మంత్రి రామానాయుడు మాట్లాడుతూ త్వరలో వెలుగొండ ప్రాజెక్టును సందర్శిస్తానని, నిర్మాణ పనులు పూర్తిగా పరిశీలిస్తానని, నిర్వాసితులతో మాట్లాడతానని, ప్రాజెక్టు నిర్మాణానికి పూర్తిస్థాయిలో విధులు విడుదల చేస్తానని హామీ ఇచ్చారు. అంతేకాకుండా ప్రకాశం జిల్లా చివరి భూముల వరకు సాగర్ జలాలు సాగునీటిని అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు, ఏపీ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు గుజ్జుల ఈశ్వరయ్య, సిపిఐ ప్రకాశం జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ, కార్యదర్శివర్గ సభ్యులు కే వెంకట్రావు, ఏపీ రైతు సంఘం ప్రకాశం జిల్లా కార్యదర్శి కే వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఫోన్ చేస్తే సమస్యను పరిష్కరించాలి

సంబంధిత శాఖల అధికారుల దృష్టికి తీసుకువెళ్తున్న విధానంపై ఆరా తీశారు. అనంతరం ఫిర్యాదుదారులతో కలెక్టర్ ప్రత్యేకంగా ఫోన్లో మాట్లాడారు. కాల్ సెంటర్ దృష్టికి తీసుకువచ్చిన సమస్య పరిష్కారం అయ్యిందా? అధికారులు ఎంత సేపటికి స్పందించి సమస్యను పరిష్కరించారు? తదితర వివరాలను వారిని అడిగి తెలుసుకున్నారు. ప్రతి సమస్యను సత్వరమే పరిష్కరించేలా సంబంధిత శాఖలను సమన్వయం చేయాలని కంట్రోల్ రూమ్ సిబ్బందిని కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెంట డిఆర్ఓ ఆర్ శ్రీలత, విపత్తుల నిర్వహణ విభాగ డి.పి.ఎం.మాధురి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ లోకేశ్వరరావు, ఇతర అధికారులు ఉన్నారు.



## నూతన మద్యం దుకాణాలు ప్రారంభం

### మద్యం కొనుగోలుకు గుమికూడిన మద్యం ప్రియులు



(షణ్ముఖ వెలుగు, సింగరాయకొండ, అక్టోబర్ 16)

నూతన మద్యం విధానానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. మద్యం దుకాణాల వేలం పాటలో మద్యం రిటైల్ దుకాణాల అమ్మకాలకు ప్రభుత్వం బుధవారం నుండి అనుమతి ఇచ్చింది. వేలం పాటలో మద్యం దుకాణాలను పొందిన దూకాణ దారులకు బుధవారం ఉదయం 10 గంటలకు సరుకు చేర్చాల్సి ఉంది కానీ ఒంగోలు డిపో నుంచి రావడం ఆలస్యం కావడం తో మధ్యాహ్నం 3 గంటలకు స్టాకు షాప్ కి వచ్చింది. సింగరాయకొండ మండల పరిధిలో 51 నుండి 56 వరకు ఆరు షా పులకు వేలం లో మంజూరు లభించింది. సింగరాయకొండ మండలం లో షాప్ నం 51ని మార్నెని బాలకృష్ణ ( బాలకృష్ణ వైన్స్) వేలంలో పొందారు. దానితో లాంఛనంగా మద్యం అమ్మకాలను సాంప్రదాయం ప్రకారం ప్రారంభించారు. మద్యం దుకాణం అమ్మకాలు ప్రారంభించడంతో మద్యం ప్రియులు మద్యం కొనుగోళ్లకు ఎగబడ్డారు. మండలంలో ఆరు దుకాణాలు ప్రారంభం కావాల్సి ఉండగా బుధవారం ఒకే షాపు ప్రారంభం అయింది.

## ప్రజలకు అండగా నిలవండి

### మాజీ ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, అక్టోబర్ 16)

తీవ్ర తుఫాను వర్షాల నేపథ్యంలో ఆత్మకూరు నియోజకవర్గంలోని పెన్నా పరివాహక గ్రామాలు, వాగులకు సమీపంలో ఉండే కాలనీల్లో నివసించే ప్రజలకు వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు అండగా నిలవాలని ఆత్మకూరు మాజీ ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి కోరారు. తుఫాను కారణంగా శనివారం రాత్రి నుండి కురుస్తున్న వర్షాలతో పెన్నా పరివాహక ప్రాంతాలు, ఫిష్ నిలవాలన్నారు. మరో 48 గంటల పాటు తీవ్ర వర్షాలు కురవనున్న నేపథ్యంలో లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయాలని అధికారులను కోరారు. నియోజకవర్గ పరిధిలోని వాగుల వద్ద పరిస్థితిని అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించి అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. వర్షాల వల్ల ఎవరూ ఇబ్బందులు పడకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధలు ప్రజలకు అండగా నిలిచి ఎటువంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని కోరారు.

## డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచాలి

### తుఫాన్ కారణంగా వివేకానంద కాలనీలోకి వర్షపు నీరు

### తక్షణమే స్పందించి లోతట్టు ప్రాంతాలను పరిశీలించిన గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల

### అధికారులకు పలు ఆదేశాలు

(షణ్ముఖ వెలుగు, గిద్దలూరు, అక్టోబర్ 16)

తుఫాన్ ప్రభావంతో గత రాత్రి నుంచి కురుస్తున్న వర్షాలతో గిద్దలూరు పట్టణం, వివేకానంద కాలనీలోని ఇళ్లలోకి వర్షపు నీరు చేరటంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారనే విషయాన్ని తెలుసుకున్న గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి హుటాహుటిన సంఘటనా స్థలానికి సంబంధిత అధికారులతో చేరుకొని, అక్కడి పరిస్థితిని పరిశీలించారు. స్థానిక ప్రజలతో మాట్లాడి వర్షపు నీరు ఇళ్లలోకి చేరిన తీరును అడిగి తెలుసుకున్నారు. డ్రైనేజీ కాలువలు సరిగ్గా లేకపోవటం వలన వర్షపు చేరిందని అక్కడి మహిళలు తెలియచేయగా వెంటనే అక్కడ చేరిన నీటిని దారి మళ్లించాలని భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరగకుండా శాశ్వత పరిష్కారం చేయాలని అధికారులను ఆదేశించారు. నంద్యాల రోడ్డులోని సగిలేరు వాగు వరద ఉధృతిని పరిశీలించి, వరద ఉధృతం పై అధికారులు ఎప్పటికప్పుడు పరిశీలన చేస్తున్నారని, ప్రజలకు ఏ అవసరం వచ్చినా కంట్రోల్ రూమ్ నెంబర్ కు కానీ లేదా తనకు కానీ ఫోన్ చేయవచ్చునని తెలిపారు. రాష్ట్రంతో పాటు నియోజకవర్గంలో ఈరోజు రేపు వర్షాలు పడతాయని వాతావరణ శాఖ తెలిపిందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎన్డీఏ ప్రభుత్వం ప్రజలకు ఏ చిన్న సమస్య వచ్చినా వెంటనే స్పందించి భరోసాగా నిలుస్తుందన్నారు. తమకు సమస్య వచ్చిందని తెలియగానే స్పందించి సంఘటన స్థలానికి చేరుకొని భరోసానిచ్చిన ఎమ్మెల్యేకి స్థానిక ప్రజలు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు నగర పంచాయతీ కమిషనర్ వెంకట దాసు, మండల తహసీల్దార్ ఆంజనేయ రెడ్డి, అధికార యంత్రాంగం, పట్టణ తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.







## కనిగిరి మున్సిపల్ కోఅప్షన్ మెంబర్ ఖాజాని పరామర్శించిన ఏపీ రెడ్డి కార్పొరేషన్ మాజీ చైర్మన్ చింతలచెరువు



(షణ్ముఖ వెలుగు, కనిగిరి, అక్టోబర్ 16)

ఇటీవల కాలు గాయంతో బాధ పడుతున్న కనిగిరి మున్సిపల్ కోఅప్షన్ మెంబర్ ఖాజాని పరామర్శించిన మాజీ ఆంధ్రప్రదేశ్ రెడ్డి కార్పొరేషన్ చైర్మన్ చింతలచెరువు సత్యనారాయణరెడ్డితో పాటు వీరంరెడ్డి బ్రహ్మరెడ్డి, మారాంరెడ్డి రవీంద్ర, లతీఫ్, ఖాసీంసా, ఖాసీం, నారాయణ స్వామి, ఖాదర్ వలి పరామర్శించారు.

## సాయి బాబా దేవస్థానం ట్రెజరర్ ముచ్చెర్ల ధర్మాను పరామర్శించిన చింతలచెరువు





(షణ్ముఖ వెలుగు, కనిగిరి, అక్టోబర్ 16)

ఇటీవల కాలు గాయంతో బాధ పడుతున్న సాయి బాబా దేవస్థానం ట్రెజరర్ ముచ్చెర్ల ధర్మాను మాజీ ఆంధ్రప్రదేశ్ రెడ్డి కార్పొరేషన్ చైర్మన్ చింతలచెరువు సత్యనారాయణరెడ్డి పరామర్శించారు. వారితో పాటు దేవకి సుబ్రహ్మణ్యం, వీరంరెడ్డి బ్రహ్మ రెడ్డి, మారంరెడ్డి రవీంద్ర, లతీఫ్, ఖాసీంసా, ఖాసీం, నారాయణస్వామి, ఖాదర్ వలి, తదితరులు పరామర్శించారు.

## అనేగొట్టం గ్రామం వీధులో భారీగా వర్షపునీరు వీధులన్నీ జలమయం





(షణ్ముఖ వెలుగు, దొరవారిసత్రం, అక్టోబర్ 16)

తిరుపతి జిల్లా దొరవారి సత్రం మండలం పూలతోట సచివాలయం పరిధిలో ఉన్న అనేగొట్టామ్ గ్రామం విధులులో నీళ్లు జలమయంగా మారిపోయాయి. ఆ గ్రామస్తులు ఇంటినుండి బయటకి రాలేని పరిస్థితి. మా గ్రామంలో చిన్న వర్షం కురిసిన ఇదేవిధంగా వుంటాది అని గ్రామ ప్రజలు బాధ పడుతున్నారు. జీవితమంతా మాబ్రతుకులు ఇంతేనా అని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## ముత్యాల వారి పెళ్లి సందడిలో పాల్గొన్న వైసీపీ కనిగిరి ఇంచార్జి దద్దాల





(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, అక్టోబర్ 16)

కనిగిరి పట్టణం వెన్నల అపార్ట్మెంట్ లో ముత్యాల వారి పెళ్లిసందడి కార్యక్రమంలో పాల్గొని వధువు ముత్యాల సుమని రెడ్డిని ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు కనిగిరి వైసీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్. ఈ కార్యక్రమంలో ఆయన వెంట మాజీ రాష్ట్ర రెడ్డి కార్పొరేషన్ చైర్మన్ చింతలచెరువు సత్యనారాయణ రెడ్డి,మాజీ పీడీసీసీ బ్యాంకు చైర్మన్ ప్రసాద్ రెడ్డి, జడ్పీటీసీ కస్తూరి రెడ్డి, ముత్యాల నారాయణ రెడ్డి,ఆదినారాయణ రెడ్డి, గోపవరపు బొర్రారెడ్డి, వైసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నెల్లూరులో నూతన రెస్టారెంట్ ఈడెన్ బిస్ట్రో







(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, అక్టోబర్ 16)
నెల్లూరులో ఫుడ్ బిజినెస్‌కి ఉన్న ప్రాధాన్యత మనకు తెలిసినదే ఇదే క్రమంలో, కొత్త స్ఫూర్తితో "ఈడెన్ బిస్ట్రో" అనే రెస్టారెంట్‌ని "సాగర్" చేతుల మీదుగా , "విజయ్", "చిన్న"(రెస్టారెంట్ ఓనర్స్) ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ నూతనంగా ప్రారంభమైన రెస్టారెంట్లో ఉన్న ఆఫర్స్‌ని తెలియపరిచారు స్టూడెంట్స్ , ఫ్యామిలీ మెంబర్స్‌కి ఫైవ్ పర్సెంట్ ఆఫ్ ఉన్నట్లు తెలిపారు. ఈ రెస్టారెంట్ ఒక అడ్రస్ ముత్తుకూరు గేటు నుండి జిపిఆర్ కళ్యాణమండపానికి వెళ్ళు దారిలో ఉన్నదని తప్పకుండా మా రెస్టారెంట్ ని విస్ట్ చేయండి అని వారు తెలిపారు.

## టిట్కో నివాసాలను పరిశీలించిన ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి





(షణ్ముఖ వెలుగు, కావలి, అక్టోబర్ 16)
కావలి మద్దూరుపాడు టిడ్కో నివాసలను అధికారులతో కలిసి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి మాట్లాడుతూ వర్షపు నీరు నివాసాల మధ్య నిలిచిపోవడంతో ఇక్కట్లు ఎదుర్కొంటున్న టిట్కో నివాస ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆయన కోరారు.తక్షణమే మోటార్ల ద్వారా నీటిని తొలగించాలంటూ అధికారులకు ఆదేశాలు ఆదేశాలు జారీ చేసేమన్నారు.టిట్కో ఇళ్లలో నివాసం సముదాయంలో నివసిస్తున్న ప్రజలకు మంచినీళ్లు భోజన వసతులు ఏర్పాటు చేయాలని అధికారులకు పలు సూచనలు చేశారు.

## చేపల నష్టం రూ.3 లక్షలు

### జిల్లా మత్స్యశాఖ అధికారి చంద్రశేఖర్‌రెడ్డి

### ఇన్‌లెట్ కాలువను పరిశీలించిన కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, అక్టోబర్ 16)
భారీ వర్షాల వలన ఒంగోలు మత్స్య సహకార సంఘం పరిధిలోని పెళ్లూరు చెరువులో నీరు పొంగిందని, ఈ క్రమంలో నీటితోపాటు చేపలు కూడా వెళ్లిపోవడం వలన సుమారు మూడు లక్షల రూపాయల నష్టం వచ్చినట్లు జిల్లా మత్స్యశాఖ అధికారి చంద్రశేఖర్‌రెడ్డి తెలిపారు. ఈ చెరువు ఇన్ లెట్ కాలువ ద్వారా బయటకు పోతున్న మత్స్య సంపదను కాపాడుకునేందుకు కాలువలో రైతులు ఏర్పాటుచేసిన ఇనుప వలలు కూడా దెబ్బతిన్నట్లు ఆయన చెప్పారు. పరిస్థితిని జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా దృష్టికి తీసుకు వెళ్ళగా కలెక్టర్ ఇన్‌లెట్ కాలువను సందర్శించి దెబ్బతిన్న మెష్, వలలను పరిశీలించారు. రైతులకు మరింత నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెంట మత్స్యశాఖ డెవలప్మెంట్ ఆఫీసర్ రవి, ఇతర అధికారులు ఉన్నారు.

# జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్













(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, అక్టోబర్ 16)
భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రకాశం జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ సూచించారు. జిల్లా వ్యాప్తంగా చెరువులు, వంకలు, వాగులు వద్ద ఎలాంటి సంఘటనలు జరగకుండా పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు చేయాలన్నారు. చదలవాడ గ్రామ రామన్న చెరువు చుట్టూ ప్రక్కల పరిస్థితులను డ్రోన్ కెమెరా ద్వారా జిల్లా ఎస్పీ వీక్షించారు. జిల్లాలో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో జిల్లా పోలీసు శాఖ అన్ని ముందస్తు చర్యలు తీసుకొని, ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉందన్నారు. నాగులుప్పలపాడు పోలీస్ స్టేషన్ పరిధిలోని చదలవాడ గ్రామ రామన్న చెరువు కట్ట తెగ్గటంతో 216వ నంబర్ ఒంగోలు, దిగమర్రు జాతీయ రహదారి పైకి భారీగా దాదాపు అర కిలోమీటర్ మేర రోడ్డుపై ప్రవహిస్తున్న వరద నీరును జిల్లా ఎస్పీ స్వయంగా, డ్రోన్ కెమెరాతో పరిశీలించి అధికారులకు పలు సూచనలు తెలియచేసారు. ఎడతెరిపిలేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు జిల్లాలోని నదులతో పాటు వాగులు, వంకలు పొంగి ప్రవహిస్తున్నాయి. నదీ పరీవాహక ప్రాంతాలలో ముమ్మరంగా గస్తీ నిర్వహించాలని, ప్రయాణించేందుకు అనువుకాని మార్గాల్లో, నీట మునిగిన రహదారుల వద్ద పికెట్స్ లను ఏర్పాటు చేసి రహదారులను మూసివేయాలని, ఇతర మార్గాల ద్వారా వాహనాలు వెళ్లేలా చర్యలు తీసుకోవాలన్నారు. లోతట్టు ప్రాంతాలలో ఉన్న ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ, అవసరమైన ప్రాంతాల్లో సహాయక శిబిరాలు, పునరావాస కేంద్రాలు గుర్తించి అవసరమైన చర్యలు చేపట్టాలని పోలీసు అధికారులను జిల్లా ఎస్పీ ఆదేశించారు. ఎటువంటి ప్రాణనష్టం సంభవించకుండా పోలీస్ అధికారులు మరియు సిబ్బంది అందరూ అప్రమత్తంగా ఉంటూ విధులు నిర్వహించాలని ఎస్పీ సూచించారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో లోతట్టు ప్రాంతాలలో నివసించే ప్రజలు అందరూ సురక్షితంగా పునరావాస కేంద్రాలకు తరలి వెళ్లాలని కోరారు. ముంపు తీవ్రత ఎక్కువగా ఉండే అవకాశం ఉన్న ప్రాంతాలలో రెస్క్యూ టీమ్స్ సిద్ధంగా ఉంచామని, ఎలాంటి విపత్కర పరిస్థితులు ఎదురైనా ధీటుగా ఎదుర్కొనేందుకు జిల్లా పోలీస్ యంత్రాంగం 24 గంటలు అప్రమత్తంగా ఉందని, ప్రజలు ధైర్యంగా ఉండాలని, అదేవిధంగా జిల్లా పోలీస్ యంత్రాంగం రెవెన్యూ శాఖ సహకారంతో పునరావాస కేంద్రాల వద్ద ప్రజలకు కావలసిన అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని, వరద ఉధృతి తగ్గేవరకు అనవసర ప్రయాణాలు చేయవద్దని, పొంగిపొర్లుతున్న వాగులు, వంకలను దాటి వెళ్లే ప్రయత్నం కూడా ఎవరు చేయవద్దని కోరారు. తుఫాన్ ఎఫెక్ట్ ను ఎదుర్కోవడానికి జిల్లా వ్యాప్తంగా ముగ్గురు అడిషనల్ ఎస్పీలు, నలుగురు డిఎస్పీలు, సీఐలు, ఎస్సైలు మరియు సిబ్బందితో 18 టీములు ఏర్పాటు చేసినట్లు, ప్రతి టీములో 20 మంది సిబ్బంది, ప్రత్యేక శిక్షణ పొందిన పోలీస్ బలగాలు సహాయక చర్యల నిమిత్తం సిద్ధంగా ఉన్నారు. వాగులు రోడ్లపై ప్రవహించే ప్రాంతాల్లో పోలీసులతో బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. సహాయక చర్యల్లో పాల్గొనే బృందాలకు అవసరమైన లైటింగ్ సామాగ్రి, లైఫ్ జాకెట్లు, సహాయచర్యలు నిమిత్తం తాళ్లు, బ్యాటన్లు, జేసీబీ మొదలగు సామగ్రి సంసిద్ధంగా ఉంచారు. అత్యవసర పరిస్థితుల్లో తక్షణ సహాయం పొందాలనుకుంటే వెంటనే పోలీస్ కంట్రోల్ రూమ్ లోని 112 కి, పోలీస్ వాట్సాప్ నెంబర్, కాల్ 9121102266, సంబంధిత స్థానిక పోలీసు అధికారులకు ఫోన్ చేసి తక్షణ సహాయం పొందవలసిందిగా కోరారు. అన్ని సబ్ డివిజన్ పరిధిలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయటం జరిగింది. అనంతరం నాగులుప్పలపాడు పోలీస్ స్టేషన్ ను ఎస్పీ సందర్శించారు. స్టేషన్ పరిసర ప్రాంతాలు, వివిధ గదులను పరిశీలించి పరిసరాలను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా, ఆహ్లాదంగా ఉంచుకోవాలని సూచించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రమాదకర వాగులు, వంతెనల గురించి అధికారులను అడిగి తెలుసుకొని పలు సూచనలు తెలియచేసారు. జిల్లా ఎస్పీ వెంట ఎఆర్ డిఎస్పీ చంద్ర శేఖర్, ఒంగోలు రూరల్ సీఐ యన్ శ్రీకాంత్ బాబు, ఆర్ఐ సీతారామిరెడ్డి, యన్‌జిపాడు ఎస్ఐ శ్రీకాంత్, సిబ్బంది ఉన్నారు.

# సముద్రంలో ఎవరూ వేటకు వెళ్లకండి

### మైపాడు సముద్రతీరాన్ని పరిశీలించిన కలెక్టర్ ఆనంద్, ఎస్పీ కృష్ణ కాంత్

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, అక్టోబర్ 16)
మరో 24 గంటల పాటు అప్రమత్తంగా ఉండాలని, సముద్రంలోకి ఎట్టి పరిస్థితుల్లోనూ ఎవ్వరూ వేటకు వెళ్లొద్దని జిల్లా కలెక్టర్ ఆనంద్, ఎస్పీ కృష్ణకాంత్ మత్స్యకారులకు సూచించారు. బుధవారం ఇందుకూరుపేట మండలం మైపాడు సముద్ర తీరంలో కలెక్టర్, ఎస్పీ పర్యటించి స్థానిక మత్స్యకారులతో మాట్లాడారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. సముద్రంలో ఎవరూ వేటకు వెళ్లరాదని, మరో 24 గంటలపాటు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. జిల్లాలో ఇప్పటివరకు ఎటువంటి ప్రాణ నష్టం, ఆస్తి నష్టం జరగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకున్నామని చెప్పారు. జిల్లాలో జలదంకి, కావలిలో అత్యధికంగా వర్షపాతం నమోద్కెనట్లు కలెక్టర్ చెప్పారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించి అన్ని భోజనం, తాగునీరు, మందులు మొదల్కెన సౌకర్యాలు కల్పిస్తున్నట్లు చెప్పారు. జిల్లాలో సుమారు 500 మందికి పైగా ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించినట్లు కలెక్టర్ తెలిపారు. ఎవరూ అధైర్యపడొద్దని, జనజీవనానికి ఇబ్బందులు లేకుండా అన్ని చర్యలు చేపడుతున్నట్లు కలెక్టర్ మత్స్యకారులకు భరోసా ఇచ్చారు. జిల్లా ఎస్పీ కృష్ణకాంత్ మాట్లాడుతూ.. పెన్నానది పరివాహక ప్రాంతంలో కట్టలు బలహీనంగా ఉన్నచోట పోలీసు బందోబస్తును ఏర్పాటు చేసినట్లు చెప్పారు. రెవెన్యూ సిబ్బంది సహకారంతో పోలీసు అధికారులంతా అప్రమత్తంగా ఉంటూ ఎప్పటికప్పుడు పరిస్థితిని పరిశీలిసున్నట్లు చెప్పారు. కాజ్‌వేల వద్ద పోలీసు పహారా ఉంచినట్లు చెప్పారు. ప్రజలందరూ కూడా అప్రమత్తంగా ఉంటూ ఈ రెండురోజులు జాగ్రత్తలు తీసుకోవాలని ఎస్పీ సూచించారు. అనంతరం గంగపట్నంలోని ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటుచేసిన పునరావాస కేంద్రాన్ని కలెక్టర్, ఎస్పీ పరిశీలించారు. పునరావస కేంద్రంలోని ప్రజలకు కల్పిస్తున్న సౌకర్యాలపై కలెక్టర్ ఆరాతీశారు. భోజనం, మందులు అందిస్తున్నారా అని అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఇళ్లు లేని వారికి ఇళ్లు మంజూరు చేస్తామన్నారు. బకింగ్ హామ్ కాలువ మీద బ్రిడ్జి నిర్మించాలని కోరగా పరిశీలిస్తామన్నారు. కలెక్టర్ వెంట నెల్లూరు ఆర్డీవో నాగ సంతోష్, అనూష, పలువురు రెవెన్యు, పోలీస్ అధికారులు ఉన్నారు.





## కాకుపల్లి గ్రామంలో సీసీ రోడ్లు శంకుస్థాపన చేసిన టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి





(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, అక్టోబర్ 16)
నెల్లూరు రూరల్ మండలంలో కాకుపల్లి గ్రామంలో పల్లె పండుగ కార్యక్రమంలో పాల్గొని కాకుపల్లి గ్రామంలో రూ.10 లక్షలనిధులతో డ్రైన్, సిసి రోడ్లు పనులను టిడిపి సీనియర్ నాయకులు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు నెల్లూరు రూరల్ మండలాల్లో పల్లె పండుగ కార్యక్రమం 18 గ్రామాలకు రెండు కోట్ల రూపాయల నిధులతో రోడ్లు డ్రైనేజీలు, మౌలిక వసతులు కల్పన కృషి చేస్తున్నామని కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి తెలిపారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గాన్ని అభివృద్ధి బాటలో నడిపించాలని లక్ష్యంగా పనిచేస్తున్నారని కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బూడిద విజయ్ కుమార్ యాదవ్, ఎం.పీ.టీ.సీ రవీంద్రరెడ్డి, సర్పంచ్ కోసురు సుభాషిణి, ఉపసర్పంచ్ సాల్మన్, ఎంపీడీఓ శైలేంద్రబాబు, టిడిపి నాయకులు కోసురు కేశవులు, శివకుమార్, మహీంద్రారెడ్డి, రాజగోపాల్ రెడ్డి, వెంకటరత్నం, మోహన్, కోటేశ్వరరావు, వేణు, శ్రీను, సూర్యం, మనోహర్, రామకృష్ణ, బుజ్జమ్మ, మండల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# యుద్ధ ప్రాతిపదికన చెరువుకు మరమ్మతులు చేపట్టాలి

### జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా











(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, అక్టోబర్ 16)
భారీ వర్షాల నేపథ్యంలో జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా బుధవారం నాగులుప్పలపాడు మండలం, చదలవాడ గ్రామాన్ని సందర్శించి, చదలవాడ చెరువుకు గండి పడి చదలవాడ గ్రామం వద్ద ముంపుకు గురైన ఒంగోలు - చీరాల జాతీయ రహదారిని పరిశీలించారు. యుద్ధ ప్రాతిపదికన చెరువుకు గండి పడిన ప్రదేశంను ఇసుక బస్తాలతో నింపి చెరువు నీరు రహదారి పైకి రాకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్, ఇరిగేషన్, పంచాయతీ రాజ్ శాఖ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. చెరువు పూర్తీగా ఆక్రమణ కు గురైందని, అలాగే చెరువు కట్టను పటిష్టం చేయాల్సిన అవసరం ఉందని, భారీ వర్షాలు పడిన ప్రతిసారి ఇదే సమస్య వస్తున్నదని, శాశ్వత పరిష్కారం చూపాలని గ్రామస్తులు ఈ సందర్భంగా కలెక్టర్‌ను కోరారు. జిల్లా కలెక్టర్ స్పందిస్తూ పూర్తి స్థాయిలో పరిశీలన చేసి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఇరిగేషన్, పంచాయతీ రాజ్ శాఖ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. కలెక్టర్ వెంట ఒంగోలు ఆర్డీఓ లక్ష్మి ప్రసన్న, మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పూడికతీత పనులు యుద్ధప్రాతిపదికన చేపట్టాలి

**- తాగునీరు, విద్యుత్ కు ఇబ్బందులేకుండా చూడాలి - అధికారులకు సూచించిన కలెక్టర్ తమీమ్ అన్సారియా**







**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, అక్టోబర్ 16)**

భారీ వర్షాల నేపథ్యంలో లోతట్టు ప్రాంతాల్లో వర్షం నీరు నిల్వకుండా పూడికతీత పనులను యుద్ధప్రాతిపదికన చేపట్టడంతో పాటు ప్రజలకు తాగునీటికి, విద్యుత్ కు ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా మున్సిపల్ అధికారులను ఆదేశించారు. భారీ వర్షాల నేపథ్యంలో జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా, నగర మేయర్ గంగాడ సుజాతతో కలసి బుధవారం ఉదయం ఒంగోలు నగరంలో క్షేత్రస్థాయిలో పర్యటించారు. తొలుత జిల్లా కలెక్టర్ మదర్ థెరిస్సా కాలనీని సందర్శించి, నల్లవాగును, అక్కడ పరిస్థితులను పరిశీలించి ఆ ప్రాంత వాసులతో మాట్లాడటం జరిగింది. ఈ కాలనీలో వర్షం నీరు నిల్వకుండ అవసరమైన పూడికతీత పనులు చేపట్టాలని అలాగే విద్యుత్ కు తాగునీటికి ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. అనంతరం జిల్లా కలెక్టర్ బి.ఎస్ ఆర్ కాలనీని పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, భారీ వర్షాల నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా లోతట్టు ప్రాంతాల పై ప్రత్యేక దృష్టి సారించి వర్షం నీరు నిల్వఉండకుండా చర్యలు తీసుకోవడం జరుగు చున్నదన్నారు. ఒంగోలు నగరంలోని లోతట్టు ప్రాంతాలైన కేశవరాజుగుంట, బలరాంకాలనీ, నేతాజికాలనీ, నెహ్రూ నగర్, మదర్ థెరిస్సా కాలనీ తదితర కాలనీలపై ప్రత్యేక దృష్టి సారించి ఆయా ప్రాంతాల్లో వర్షం నీరు నిల్వకుండా యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకోవడం జరుగు చున్నదన్నారు. అవసరమైతే ఈ ప్రాంత ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. జిల్లా లో మొత్తం 35 పునరావాస కేంద్రాలను గుర్తించడం జరిగిందని, ప్రస్తుతం ఒంగోలు, టంగుటూరు, కొత్తపట్నం, సింగరాయకొండ మండలాలలో ఐదు పునరావాస కేంద్రాలను ఓపెన్ చేసి సుమారు 200 మంది ప్రజలకు షెల్టర్ ఇవ్వడం జరుగుచున్నదన్నారు. జిల్లా ను రెడ్ జోన్ గా ప్రకటించినందున జిల్లా యంత్రాంగాన్ని అప్రమత్తం చేసి అవసరమైన ముందస్తు చర్యలు తీసు కుంటున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఓవర్ ఫ్లో అవుతున్న సప్టాల వద్ద రెవెన్యూ, పోలీసు సిబ్బంది ని కూడా నియమించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. ప్రజలు కూడా అటువసరమైతే తప్ప బయటకు రావద్దని జిల్లా కలెక్టర్ సూచించారు. అనంతరం కొప్పోలు - కరవది రోడ్డు లోని డంపింగ్ యార్డు వద్ద గల మునిగిపోయిన ముడికొండవాగు లో లెవెల్ సప్టాను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. వరద ఉధృతి తగ్గేవరకు ఎవరినీ వెళ్ళనీవద్దని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ వెంట, నగరపాలక సంస్థ కమిషనర్ వేంకటేశ్వరరావు, ఆర్డీవో లక్ష్మి ప్రసన్న, మున్సిపల్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## వర్షాలు పట్ల పట్టణ ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్**



**(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, అక్టోబర్ 16)**

వర్షాలు పట్ల పట్టణ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ అన్నారు. బుధవారం కనిగిరి పట్టణంలోని ఒకటో వార్డు బొగ్గుల గొంది కాలని పరిసర ప్రాంతాల్లో ఆయన పర్యటించి వర్షాల పట్ల నష్ట పరిహారాలు జరిగాయా లేవని ప్రత్యక్షంగా ప్రజలు అడిగి తెలుసుకోగా ఎలాంటి నష్టం జరగలేదని తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో పట్టణంలోని ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని ముఖ్యంగా లోతట్టు ప్రాంత ప్రజలు పాత మట్టి మిద్దెలు కూలిపోవడానికి సిద్ధంగా ఉన్న ఇండ్లలో ఎవ్వరు కూడా నివాసం ఉండవద్దని ప్రజలకు సూచించారు. వర్షాల కారణంగా విద్యుత్ స్తంభాలు ట్రాన్స్ఫారంలు షార్ట్ సర్క్యూట్ వచ్చే అవకాశం ఉన్నది కనుక విద్యుత్ పట్ల జాగ్రత్తగా ఉండాలని పట్టణ ప్రజలకు సూచించారు. పట్టణంలో నీరు పారిశుధ్యంపై ప్రజలకు ఇబ్బంది లేకుండా ప్రత్యేక చర్యలు తీసుకోనున్నట్లు ఆయన తెలిపారు.

## చివరి భూముల వరకు సాగునీరు అందించడమే లక్ష్యం

**ఎమ్మెల్యే జూలకంటి**



**(షణ్ముఖ వెలుగు, మాచర్ల, అక్టోబర్ 16)**

కాలువ చివరి భూమి వరకు సాగునీరు అందించడమే ఎన్డీఏ కూటమి ప్రభుత్వ లక్ష్యమని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి అన్నారు. బుధవారం కారంపూడి మండల పరిధిలోని లక్ష్మీపురం గ్రామంలో రామాపురం మేజర్ కాలువలోని పూడికతీత పనులు జంగిల్ క్లియరెన్స్ పనులను ప్రత్యేక పూజలు చేసి ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి మాట్లాడుతూ గత పాలకులు అన్నదాతల సమస్యలను పట్టించుకోలేదన్నారు. గడచిన ఐదు సంవత్సరాలలో కాలువలు మరమత్తులు నోచుకోకపోవడంతో కాలువలో వంద్రులతోపాటు కాలువ గట్టున పిచ్చి చెట్లు పెరిగి అడవులను తలపిస్తున్నాయని అన్నారు. దీనివలన కాలువగట్లకు లీకేజీలు ఏర్పడి రైతుల పంట పొలాలకు సాగునీరు అందటం లేదన్నారు. తమ ప్రభుత్వం అన్నదాతలకు అండగా నిలవటంతోపాటు వారి సంక్షేమానికి మొదట ప్రాధాన్యత ఇస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 21వ డివిజన్ వనంతోపు సెంటర్‌లో వరద ప్రభావిత ప్రాంతాల్లో అధికారులతో కలిసి పరిశీలించిన టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి



**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, అక్టోబర్ 16)**

నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని 21 వ డివిజన్ వనంతోపు సెంటర్ నందు వరద ప్రభావిత ప్రాంతాలలో అధికారులతో కలసి పర్యటించిన టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి. గత రెండు రోజుల నుంచి రూరల్ శాసనసభ్యులు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి నిత్యం పార్టీ నాయకులను, అధికారులను అప్రమత్తం చేస్తూ, ప్రజలకు ఎలాంటి ఇబ్బంది రాకుండా ముందుస్తూ చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ సందర్భంగా టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి మాట్లాడుతూ..గతంలో చిన్నపాటి వర్షానికే అండర్ బ్రిడ్జీలలో నీరు ఎక్కడికక్కడ నిల్వఉండి ప్రజలు ఇబ్బందిపడే పరిస్థితి ఉండేది. మూడు రోజుల నుంచి వర్షాలు పడుతున్నా గత పరిస్థితి లేదు. మునిసిపల్ శాఖా మంత్రి పొంగూరు నారాయణ, నెల్లూరు రూరల్ శాసనసభ్యులు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి చొరవతో గత నెలలో నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో అనేక ప్రాంతాలలో కోటి రూపాయల వ్యయంతో కాలువల పూడికతీత పనులను చేయడమే ఇందుకు ప్రధాన కారణం అన్ని అన్నారు.ప్రజలకు కావలసిన అన్ని సదుపాయాలను ఏర్పాటు చేస్తున్నాం. రాబోయే రెండు రోజులు ప్రజలు జాగ్రత్తగా ఉండాలి. మీకు ఎప్పుడు ఏ అవసరం వచ్చినా నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయం అన్నివిధాలుగా అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ కార్పొరేషన్ ఇ.ఇ. శేషగిరి రావు, డి.ఇ.ఇ. ప్రసాద్, చాన్ భాషా, దిలీప్ రెడ్డి, మురళి, ప్రకాష్, వెంకటేష్, రాజేష్, బబ్లు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్న పాలకులపై ఉద్యమించాలి

**- అఖిలభారత యువజన సమాఖ్య - పూర్వ జాతీయ కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య**




**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, అక్టోబర్ 16)**

సనాతన ధర్మం పేరుతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్న పాలకులపై యువత ఉద్యమించాలని అఖిలభారత యువజన సమాఖ్య పూర్వ జాతీయ కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య పిలుపునిచ్చారు. ఏఐవైఎఫ్ ముఖ్య కార్యకర్తల సమావేశం బుధవారం నాడు కరుణానిధి అధ్యక్షతన జరిగినది. ఈ సమావేశంలో ఈశ్వరయ్య ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ సైన్సు దినదిన అభివృద్ధి చెందుతున్న తరుణంలో మతం పేరుతో కులం పేరుతో పాలకులు ప్రజలను మభ్యపెడుతూ మతాల మధ్య సిచ్చు రేపుతున్నారని అన్నారు. నాడు సనాతన ధర్మం పేరుతో సతీసహగమనం, భర్త చనిపోతే భార్యని స్థితిలో వేయటం దుర్మార్గమైన ధర్మాల పేరుతో తీవ్ర ఇబ్బందులకు గురి చేయగా టెక్నాలజీ మారి అనేక చట్టాలు న్యాయాలు రాజ్యాంగ రూపంలో వచ్చి నాటి దుర్మార్గ సంప్రదాయాలకు స్వస్తి పలికి నేడు స్వచ్ఛ స్వాతంత్రం ప్రజల ముందుకు వెళుతున్న తరుణంలో సనాతన ధర్మాన్ని అడ్డుపెట్టుకొని రాజకీయాలు చేస్తూ పాలన సాగించాలని చూస్తున్న ప్రభుత్వాలను సాగనంపాలని పిలుపునిచ్చారు. నేడు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల సమయంలో మేనిఫెస్టోలు ఇచ్చిన హామీలను అమలుపరచకపోగా అధికారంలోకి వచ్చి నాలుగు నెలలు గడుస్తున్న ఏ ఒక్క హామీని అమలు పరచలేదని ఉద్యోగ యువతకు ఇస్తానన్న నిరుద్యోగ భృతి, డి ఎస్ సి ఉద్యోగుల కల్పన లాంటి హామీలను అమలుపరచలేదని ఆరోపించారు. యువతను దగా మోసం చేస్తున్న ప్రభుత్వాలపై యువత ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఏ ఐ వై ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లెనిన్ బాబు మాట్లాడుతూ ఈనాడు అధికారంలో ఉన్నటువంటి ప్రభుత్వాలు ఎన్నికల సమయంలో నిరుద్యోగులకు అనేక హామీలు ఇచ్చి హామీలను అమరపరచకుండా అబద్ధాలు మాటలు చెబుతున్న రాష్ట్ర ప్రభుత్వాలకు తగిన బుద్ధి చెప్పాలని జిల్లాలో జిల్లా అభివృద్ధి కోసం పోరాటాలు చేయాలని యువతకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నాయకులు పి. ప్రభాకర్, పి. సుబ్బారావు, నాగరాజు ఫ్రాన్సిస్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**సర్పంచ్ కటికల రిబ్కా వెంకటరత్నం**

**(షణ్ముఖ వెలుగు, వెలిగండ్ల, అక్టోబర్ 16)**

ఇటీవల కురుస్తున్న తుఫానుకు గ్రామ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ అందించిన సందేశాన్ని గుడిపాటిపల్లి గ్రామ ప్రజలకు సర్పంచ్ కటికల రిబ్కా వెంకటరత్నం తెలిపారు. ఈ సందర్భంగా ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ కనిగిరి నియోజకవర్గం నాయకులు కటికల వెంకటరత్నం మాట్లాడుతూ నిరంతరం గ్రామ ప్రజలకు అందుబాటులో ఉంటూ తుఫాను గురించి ప్రజలను అప్రమత్తం చేయడం జరుగుతుందని అన్నారు. ప్రజలందరూ వారి వారి పరిసరాలలో అప్రమత్తంగా ఉంటున్నారన్నారు. అవసరమైతే తప్ప ప్రజలందరూ బయటకు రావద్దని ఆయన తెలియజేశారు. కార్యక్రమంలో నాయకులు గోన బర్నబాస్, విద్య కమిటీ చైర్మన్ గోన విజయ్ కుమార్, దేవదానం, ప్రసాదు, కిరణ్, షడ్రక్, తదితరులు పాల్గొన్నారు.




## ప్రజలు, అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలి

**మన్నేరు పరివాహక ప్రాంత ప్రజలకు ఎమ్మెల్యే ఇంటూరి సూచన**



**(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, అక్టోబర్ 16)**

కందుకూరు నియోజకవర్గం లింగసముద్రం మండలం రాళ్లపాడు ప్రాజెక్టుకు ప్రస్తుతం 12 అడుగుల మేర నీరు చేరింది.. ఎగువ ప్రాంతంలో కురుస్తున్న వర్షాలకు నీటిమట్టం పెరిగి అధికారులు నీరు కిందకు విడుదల చేసే అవకాశం ఉంది. ప్రజలు, అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని ఎమ్మెల్యే తెలియజేశారు. మన్నేరు వాగు ప్రవహించే ఇరువైపుల ఉండే గ్రామప్రజలు అప్రమత్తంగా ఉండాలని, రాత్రిపూట మన్నేరు ప్రవాహ ప్రాంతాలకు ఎవరు వెళ్లరాదని, మన్నేరు ప్రవహించే బ్రిడ్జిలు దాటే ప్రయత్నం చేయరాదని ప్రజలకు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు సూచించారు.

## రూ.70 లక్షల విలువైన పనులకు శంఖుస్థాపన చేసిన ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు





**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, అక్టోబర్ 16)**

పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా ఒంగోలు మండలంలోని రెండు గ్రామాల్లో రూ.70 లక్షల విలువైన పనులకు ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్‌రావు బుధవారం శంఖుస్థాపన చేశారు. ఒంగోలు మండలంలోని దశరాజుపల్లి గ్రామం, మండువవారిపాలెం గ్రామాల్లో సీసీ రోడ్లు, ఇతర పనులకు దామచర్ల శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మండల అధికారులు, సచివాలయాల సిబ్బందితో ఎమ్మెల్యే సమీక్షించారు. ప్రజలు తమ సమస్యలను పరిష్కరించాలని ఒంగోలుకు రాకుండా మీ పరిధిలోనే వాటిని పరిష్కరించాలని దామచర్ల ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కామేపల్లి శ్రీనివాసరావు, ఒంగోలు మండల ఎంపిడిఓ రంగనాయకులు, మండల తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రాజెక్టుల పురోగతిపై చర్చలు జరిపిన పబ్లిక్ అకౌంట్స్ కమిటీ సభ్యులు మాగుంట




**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, అక్టోబర్ 16)**

ఆధ్యయన సందర్శన కార్యక్రమంలో భాగంగా పబ్లిక్ అకౌంట్స్ కమిటీ సభ్యులు, ఒంగోలు పార్లమెంటు సభ్యులు, మాగుంట శ్రీనివాసులురెడ్డి బుధవారం బెంగళూరులో మిగతా కమిటీ సభ్యులతో నిర్వహించిన 3 సమావేశాలలో పాల్గొని ఆడిటర్ జనరల్ ఇచ్చిన రిపోర్టుపై 3 కేంద్ర ప్రాజెక్టుల నిర్వహణ, పురోగతిపై పరిశీలన జరిపారు. మొదటి సమావేశంలో కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ - రెవిన్యూ శాఖ, కర్నాటక - గోవా రీజిన్ ప్రతినిధులతో సమావేశమై ఆదాయ పన్ను శాఖలో "తనిఖీలు -పట్టుబడులు - చర్యల అంచనాపై" ఆడిటు పనితీరు గురించి, రెండవ సమావేశంలో అంతరిక్ష శాఖ, ఇస్రో, విక్రం సారాభాయ్ సంస్థల ప్రతినిధులతో సమావేశమై "జీసాట్ శాటిలైట్ సమర్ధత వినియోగం మరియు స్పెషల్ గ్రేడ్ కార్బన్ ఫైబర్ అభివృద్ధి" విషయాల గురించి మరియు మూడవ సమావేశంలో కేంద్ర క్రొత్త, పునరుత్పాదక శక్తి మంత్రిత్వ శాఖ, కర్నాటక ప్రభుత్వ, ఇండియా సోలార్ ఎనర్జీ కార్పొరేషన్, బెంగళూరు మెట్రో రైల్ కార్పొరేషన్ ప్రతినిధులతో సమావేశమై "ఇంధన రంగంలో మార్పులకు జరుగుచున్న విధాన చర్యల" గురించి చర్చలు జరిపారు. ఈ చర్చలలోని 3 అంశాలకు సంబంధించి ప్రతినిధులు కోరిన అన్ని సదుపాయాలు, చేసిన సూచనలను కేంద్ర ప్రభుత్వానికి సిఫార్సు చేస్తామని వారికి కమిటీ సభ్యులు తెలిపారు.

# భారీ వర్షాల నేపథ్యంలో అప్రమత్తంగా గ్రామీణ నీటి సరఫరా శాఖ

**తాగునీరు కలుషితం కాకుండా ఎప్పటికప్పుడు నీటి నాణ్యత పరీక్షలు**

**వాటర్ ట్యాంకుల వద్ద తాగునీటి సరఫరాకు విద్యుత్ అంతరాయం లేకుండా జనరేటర్ల ఏర్పాటు**







(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, అక్టోబర్ 16)

జిల్లాలో భారీ వర్షాల నేపథ్యంలో గ్రామీణ నీటి సరఫరా శాఖ అధికారులు అప్రమత్తమై పనిచేస్తున్నారు. గత రెండు రోజుల నుండి జిల్లాలో వర్షాలు కురుస్తున్నందున త్రాగు నీరు కలుషితమయ్యే అవకాశం ఉండటంతో ఆర్డబ్ల్యూఎస్ అధికారులు వాటర్ టెస్టింగ్ పై దృష్టి పెట్టారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు ఇబ్బందులు లేకుండా సురక్షితమైన త్రాగునీరు అందించడానికి ల్యాబ్ సిబ్బందిని గ్రామాలకు పంపి 46 గ్రామాల్లో నీటి నాణ్యత పరీక్షలు చేపడుతున్నామని ఆర్డబ్ల్యూఎస్ ఎస్ ఈ వెంకట రమణ తెలిపారు.. గ్రామీణ నీటి సరఫరా శాఖ డిఈ లు, ఏఈ లు ఒక్కొక్కరు 5 గ్రామాలు అధికారులు బృందాలుగా ఏర్పడి ప్రతిరోజు గ్రామపంచాయతీలో నీటి పరీక్షలు చేస్తున్నారన్నారు.. వర్షాల వల్ల త్రాగునీటి సరఫరాకు ఇబ్బంది లేకుండా సీపీఎస్ స్కీంల వద్ద 7 జనరేటర్లు ఏర్పాటు చేశామన్నారు. వర్షాల వల్ల త్రాగునీరు కలుషితం కాకుండా సిపిడబ్ల్యూఎస్ స్కీమ్స్ వద్ద కూడా జనరేటర్లు ఏర్పాటుకు సిద్ధంగా వున్నామన్నారు. భారీ వర్షాలకు విద్యుత్ సమస్యతో పార్లపల్లిలో త్రాగునీటి సమస్య ఏర్పడడంతో విద్యుత్ శాఖ సహకారంతో వెంటనే పునరుద్దరించామని చెప్పారు. ముదివర్తి గ్రామంలో సి పి డబ్ల్యూఎస్ స్కీములను ఎస్ ఈ పరిశీలించారు. భారీ వర్షాల వల్ల ప్రజలకు ఇబ్బంది లేకుండా ట్రాన్స్కో అధికారులు గ్రామీణ నీటి సరఫరా శాఖ అధికారులు సంయుక్తంగా కలిసి పనిచేస్తున్నారు. భారీ వర్షాల కారణంగా లోతట్టు ప్రాంతాల ప్రజల కోసం ఏర్పాటుచేసిన పునరావాస కేంద్రాల్లో గ్రామీణ నీటిసరఫరా శాఖ అధికారులు నిరంతరం త్రాగునీటి సరఫరా చేస్తున్నామని ఆర్డబ్ల్యూఎస్ ఎస్ ఈ వెంకటరమణ తెలిపారు.

# జోరువానలో గిరిజనుల వద్దకు సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి







(షణ్ముఖ వెలుగు, వెంకటాచలం, అక్టోబర్ 16)

వెంకటాచలం మండలంలోని కసుమూరు కొండ కింద కాలనీలో గిరిజనుల దుస్థితి చూసి సోమిరెడ్డి చలించిపోయారు. 2014-19 మధ్య టీడీపీ ప్రభుత్వ హయాంలో జరిగిన రూర్బన్ పనులు తప్ప గత ఐదేళ్లలో కాలనీలో జరిగిన పనులు శూన్యమన్నారు. ఉరుస్తున్న ఇళ్లలోనే బిక్కుబిక్కుమంటూ గిరిజనులు కాలం వెల్లదీస్తున్నారన్నారు. తాత్కాలికంగా ప్రతి ఇంటికి కప్పేందుకు టార్పాలిన్ పట్టలు తెప్పించడంతో పాటు గిరిజనులకు దుప్పట్లు పంపిణీ చేశారు సోమిరెడ్డి. గిరిజనులందరికీ పక్కా ఇల్లు నిర్మించి ఇస్తామని హామీ ఇచ్చారు. ఎక్కువ మంది చిన్నారులు బడికి దూరంగా ఉన్నారనే విషయం తెలుసుకుని తల్లిదండ్రులకు ఎమ్మెల్యే క్లాస్ తీసుకున్నారు. ప్రతి గిరిజన బిడ్డను స్కూలుకు పంపించాలని తల్లిదండ్రులకు సూచించారు. ఏ ప్రాంతానికి వెళ్లినా గిరిజనులు దీనావస్థలో ఉండటం బాధాకరమని పేర్కొన్నారు. త్వరలోనే ఐటీడీఏ ఆధ్వర్యంలో ప్రత్యేక గ్రీవెన్స్ కార్యక్రమం



నిర్వహించబోతున్నామన్నారు. గిరిజనుల సమస్యలను తెలుసుకుని ప్రతి ఒక్కరికీ ఆధార్ కార్డు, రేషన్ కార్డులు మంజూరు చేయడంతో పాటు ప్రతి ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమం అందేలా చూస్తామన్నారు. ప్రతి విషయంలోనూ మొదటి ప్రాధాన్యత గిరిజనులకే ఇవ్వబోతున్నామన్నారు. సమాజంలో అత్యంత దయనీయ స్థితిలో ఉన్న గిరిజనుల్లో మార్పు తేవడమే లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు. గిరిజనుల జీవితాల్లో మార్పు కోసం పారిశ్రామిక వేత్తలు, వ్యాపారులతో పాటు స్నేహితుల సహకారం కూడా తీసుకుంటామన్నారు. మనతో బిడ్డలైన గిరిజనుల జీవితాల్లో వెలుగులు తెచ్చేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని కోరారు. కార్యక్రమంలో పాల్గొన్న జనసేన సర్వేపల్లి నియోజకవర్గ ఇన్చార్జి బొబ్బేపల్లి సురేష్ నాయుడు, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి బొమ్మి సురేంద్ర, కుంకాల దశరధనాగేంద్ర ప్రసాద్, లగుంసాని వెంకయ్య నాయుడు, ప్రభాకర్ నాయుడు, వీరేపల్లి బాబురావు, షేక్ అన్వర్ బాషా, షరీఫ్, బొర్రా శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

# వచ్చే ఐదేళ్లలో నియోజకవర్గంలోని గ్రామాల్లో సీసీ రోడ్లు సంపూర్ణంగా పూర్తి చేస్తాం

## మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి

(షణ్ముఖ వెలుగు, తర్లుపాడు, అక్టోబర్ 16)

మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి తర్లుపాడు మండలంలోని బుద్దపల్లి గ్రామంలో పల్లె పండుగ పంచాయతీ వారోత్సవాల కార్యక్రమంలో పాల్గొని గ్రామంలోని పలు సిసి రోడ్లకు భూమి పూజ చేసి శంకుస్థాపన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 2014 -19 సంవత్సరముల తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో 85 కిలోమీటర్ల మేర నియోజకవర్గం లో సీసీ రోడ్లను పూర్తి చేశామని గత వైసిపి ప్రభుత్వ హయాంలో ఏడు కిలోమీటర్ల మేర మాత్రమే సిసి రోడ్లు వేసి గ్రామాల అభివృద్ధి మరిచారని అన్నారు. వచ్చే ఐదేళ్లలో మిగిలి ఉన్న 90 కిలోమీటర్ల సీసీ రోడ్లను పూర్తి చేస్తామని అన్నారు.ఇప్పుడు 15 కోట్లరూపాయలతో మార్కాపురం నియోజకవర్గంలో అన్ని గ్రామాల్లో సిసి రోడ్లను వేస్తామని, బుద్దపల్లి గ్రామంలో 100% పూర్తిగా సిసి రోడ్లు, గ్రామం మొత్తం డ్రైనేజీ కాలువల నిర్మాణం, గ్రామంలో పూర్తిగా ఎలక్ట్రికల్ లైట్లు, గ్రామంలో పూర్తిగా త్రాగునీటి సదుపాయం పూర్తి చేసి బుద్ద పల్లి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని అన్నారు.వచ్చే ఐదేళ్లలో ప్రతి గ్రామంలో సంపూర్ణంగా సిసి రోడ్లు డ్రైనేజ్ కాలువలు నిర్మిస్తామని ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు, తెలుగుదేశం నాయకులు, తెలుగుదేశం కార్యకర్తలు పాల్గొన్నారు.








# నూతన పౌరసరఫరాల అధికారిగా పద్మశ్రీ బాధ్యతలు



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, అక్టోబర్ 16)

ప్రకాశం జిల్లా నూతన పౌరసరఫరాల అధికారి పద్మశ్రీ బుధవారం తన కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఏపీ రెవెన్యూ అసోసియేషన్ ప్రకాశం జిల్లా అధ్యక్షుడు ఆర్వీఎస్ కృష్ణమోహన్, జిల్లా కోశాధికారి దానియేలు, కలెక్టరేట్ అధ్యక్షులు వూతకొలు శ్రీనివాసరావు, కోశాధికారి ప్రశాంత్, సల్మాన్ డీఎస్వో ఆఫీస్ సిబ్బంది మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

# రౌడీషీటర్‌లు మంచి జీవితాన్ని గడపాలి

## డీఎస్పీ శ్రీనివాసరావు





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, అక్టోబర్ 16)

జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ ఉత్తర్వులు మేరకు ఒంగోలు డిఎస్పి రాయపాటి శ్రీనివాసరావు టౌన్‌లో ఉన్న వన్ టౌన్, టూ టౌన్, తాలూకా పోలీస్ స్టేషన్ పరిధిలోని రౌడీషీటర్లను తాలూకా పోలీస్ స్టేషన్కు పిలిచి కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగింది. ఈ కౌన్సిలింగ్లో డీఎస్పీ శ్రీనివాసరావు మాట్లాడుతూ రౌడీ షీటర్‌లో ఎవరైనా సరే ఈరోజు నుంచి గొడవల్లో కానీ దందాలలో కానీ పాల్గొంటే వారిపై కఠినంగా వ్యవహరిస్తామని రౌడీషీటర్ లో మంచి జీవితాన్ని గడపాలని ఎక్కడైనా గొడవల్లో జరుగుతుంటే అక్కడి నుండి దూరంగా వెళ్లాలని ఏదైనా సమాచారం ఉంటే వెంటనే పోలీసు వారికి తెలియజేయాలని మరలా రౌడీ షీటర్ లో ఏవైనా గొడవల్లో పాల్గొంటే పిడిఎఫ్ కింద కేసులు నమోదు చేసి చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించడమైనది. ఈ కార్యక్రమంలో ఒంగోలు టౌన్ సిఐలు నాగరాజు, శ్రీనివాసరావు, అజయ్ కుమార్‌లు పాల్గొన్నారు

# కంభం చెరువును పరిశీలించిన జాయింట్ కలెక్టర్



(షణ్ముఖ వెలుగు, కంభం, అక్టోబర్ 16)

మండలంలోని కంభం చెరువును జాయింట్ కలెక్టర్ గోపాలకృష్ణ పరిశీలించారు. రెండు రోజుల నుంచి గిద్దలూరు నియోజకవర్గంలో భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఈ నేపథ్యంలో కంభం చెరువుకు భారీగా వరదనీరు వచ్చి చేరుతుంది. ఇంకా 24 గంటల పాటు వర్షాలు కురిసే అవకాశం ఉన్న నేపథ్యంలో అధికారులు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి సంభంధిత అధికారులకు గోపాలకృష్ణ పలు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం సబ్ కలెక్టర్‌తో పాటు కంభం తహశీల్దార్ కిరణ్ పాల్గొన్నారు.

# నేడు కూడా సెలవు

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, అక్టోబర్ 16)

ఈ నెల 17వ తేదీన భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నదని వాతావరణ శాఖ హెచ్చరించినందున జిల్లాలోని అంగన్వాడీ కేంద్రాలు, అన్ని యాజమాన్యాలలోని పాఠశాలలు, కాలేజీలకు గురువారం కూడా సెలవు ప్రకటిస్తున్నట్లు కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా తెలిపారు. అత్యవసరమైతే తప్ప ప్రజలు కూడా ఇళ్లలో నుంచి బయటకు రావద్దని ఆమె సూచించారు. భారీ వర్షాల వలన ఎలాంటి పరిస్థితి తలెత్తినా సమర్ధంగా ఎదుర్కొనేందుకు జిల్లా యంత్రాంగం సర్వసన్నద్ధమై ఉన్నట్లు చెప్పారు.

# జెసిబితో మట్టిని తీయించిన ఎస్ఐ కె అంకమ్మ



(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, అక్టోబర్ 16)

బంగాళాఖాతంలో వాయుగుండం ప్రభావంతో గత మూడు రోజులుగా భారీ వర్షాలు కురవడం వలన మండల కేంద్రమైన ఉలవపాడు నుండి కొల్లూరుపాడు వెళ్లే మార్గమధ్యంలో చిన్న అత్తడి వాగు కల్వర్టు పైన మూడు అంగుళాల ఎత్తులో నీరు ప్రవహిస్తూ ఉంది. దీంతో కల్వర్టు వద్ద తూము దగ్గర ఉన్న మట్టిని ఎస్ఐ అంకమ్మ జెసిబి ఏర్పాటు చేసి మట్టిన తీయించి వేయడంతో నీరు వెళ్లిపోయింది. ఈ కార్యక్రమంలో ఎస్ఐ కె అంకమ్మ, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# పునరావాస కేంద్రాల్లో 900 మంది

- లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షితంగా తరలిస్తున్న అధికారులు
- నిరంతరం పరిస్థితిని సమీక్షించిన జిల్లా కలెక్టర్ ఆనంద్
- పునరావాస కేంద్రాల్లో ప్రజలకు అన్ని సౌకర్యాలు
- భారీ వర్షాల నేపథ్యంలో అప్రమత్తంగా జిల్లా యంత్రాంగం









(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, అక్టోబర్ 16)

జిల్లాలో భారీ వర్షాలు కురుస్తున్నందున లోతట్టు ప్రాంతాల్లోని ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించడానికి జిల్లా అధికార యంత్రాంగం పటిష్ఠమైన అన్ని ముందస్తు చర్యలు తీసుకుంది. జిల్లాకు భారీ వర్షాలు,తుఫాను ముప్పు ఉంటుందని రాష్ట్ర విపత్తుల నిర్వాహణ సంస్థ,వాతావరణ శాఖ ముందస్తు హెచ్చరికలు జారీ చేయడంతో జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ , ఎస్పీ కృష్ణ కాంత్ ముందుగానే జిల్లా అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేశారు.దసరా సెలవులకు వెళ్లిన అధికారులు తక్షణమే విధులకు హాజరు కావాలని , సెలవులో ఉన్న వారు సెలవులు రద్దు చేసుకుని రావాలని ఆదేశాలు ఇచ్చారు. జిల్లాలో భారీ వర్షాలు నమోదు కావడంతో జిల్లా స్థాయి నుండి గ్రామ స్థాయి వరకు అందరూ హెడ్ క్వార్టర్స్ లో ప్రజలకు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. ప్రతి రోజూ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి సమీక్ష చేసి దిశా నిర్దేశం చేసారు. అధికారులు గ్రామ స్థాయిలో ఉండటం వల్ల ఇళ్లలోకి నీరు చేరగానే సత్వరమే స్పందించి పునరావాస కేంద్రాలకు చేర్చారు. పునరావాస కేంద్రాల్లో త్రాగునీరు,ఉదయం అల్పాహారం,రెండు పూటలా భోజనం తదితర సౌకర్యాలు కల్పించారు. జిల్లాలో ఇప్పటి వరకు 14 పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేసి సుమారు 312 కుటుంబాల్లోని 870 మందిని తరలించారు. నెల్లూరు నగరంలో నక్కల సెంటర్ కు చెందిన 80 మందిని పీఎంఆర్ స్కూల్ కు తరలించారు.నగర పాలక సంస్థ కమిషనర్ సూర్య తేజ బుధవారం వారికి స్వయంగా ఆహారం వడ్డించారు. జిల్లా కలెక్టర్ ఆనంద్, ఎస్పీ కృష్ణ కాంత్ ఇందుకూరుపేట మండలం గంగ పట్నం పంచాయితీ శ్రీనివాసపురం లో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాన్ని సందర్శించారు.భోజనం సక్రమం గా అందుతుందో లేదో ఆరా తీశారు.ఇల్లు లేని వారికి పక్కా ఇల్లు మంజూరు చేస్తామన్నారు. జిల్లాలోని ఆయా డివిజన్లలో %=ఱూ% లు,తహసీల్దార్లు స్వయంగా పర్య వీక్షిస్తున్నారు. ఆత్మకూరు, కందుకూరు, కావలి డివిజన్ పరిధిలో 312 కుటుంబాల్లోని 870 మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించడం జరిగింది. ఆత్మకూరు డివిజన్ ఆత్మకూరు మండలంలో బండారుపల్లి గ్రామంలో మండల పరిషత్ అప్పర్ ప్రైమరీ స్కూల్ లో 5 కుటుంబాలను, అప్పారావుపాలెం గ్రామంలో రైతు భరోసా కేంద్రంలో 15 కుటుంబాలను, కరటంపాడు గ్రామంలో అంగన్వాడి సెంటర్ లో 15 కుటుంబాలను, అనంత సాగరం మండలం పడమటి కంభంపాడు గ్రామ మండల పరిషత్ స్కూల్ లో 17 కుటుంబాలను, ఇనగలూరు పంచాయతీ కార్యాలయంలో ఐదు కుటుంబాలు, చేజర్ల మండలం పెళ్లూరు గ్రామంలో 11 కుటుంబాలను తరలించారు. నెల్లూరు డివిజన్ లోని బుచ్చిరెడ్డిపాలెం మండలం ఇసుక పాలెం గ్రామంలో మండల పరిషత్ అప్పర్ ప్రైమరీ స్కూల్ లో 38 కుటుంబాలను, ముత్తుకూరు మండలం నేలటూరు గ్రామంలో మండల పరిషత్ అప్పర్ ప్రైమరీ స్కూల్ లో 5 కుటుంబాలకు పునరా వాసం ఏర్పాటు చేశారు. కందుకూరు డివిజన్ లో ఉలవపాడు మండలం మన్నేటికోట గ్రామంలో సైక్లోన్ సెంటర్ లో 35 కుటుంబాలకు పునరావాసం ఏర్పాటు చేశారు. అల్లూరు మండలం సింగపేట గ్రామంలో 10 కుటుంబాలు, కావలి డివిజన్ పరిధిలో ముసునూరు కావలి పట్టణంలో మండల పరిషత్ స్కూల్ రెండు కేంద్రాలను ఏర్పాటు చేసి 141 కుటుంబాలకు పునరావాసం ఏర్పాటు చేశారు. కొడవలూరు మండలం నార్త్ రాజుపాలెం గ్రామం జిల్లా పరిషత్ హైస్కూల్ లో 14 కుటుంబాలకు పునరావాసం ఏర్పాటు చేశారు. బుధవారం వరకు జిల్లాలో మొత్తం సుమారు 900 మంది ప్రజలను పునరాస కేంద్రాలకు తరలించారు. పునరావాస కేంద్రంలో ఉన్న ప్రజలకు భోజన సౌకర్యాలు త్రాగునీరు, పాలు,బెడ్షీట్లు తదితర సౌకర్యాలు జిల్లా యంత్రాంగం కల్పించింది. ఇళ్లలో నీరు తగ్గే వరకు పునరావాస కేంద్రాలలోనే ఉంచాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ ఆదేశాలు ఇచ్చారు.

# జర్నలిస్టులందరికి సమన్యాయం చేయండి

(షణ్ముఖ వెలుగు, చీరాల, అక్టోబర్ 16)

**వర్కింగ్ జర్నలిస్టుల డిమాండ్**

**జర్నలిస్టులకు నివేశన స్థలాలపై తహసీల్దార్ విచారణ**

**జర్నలిస్టుల ముసుగులో ఇండ్ల స్థలాలపై ఫిర్యాదులు**

నియోజవర్గంలోని యావత్తు వర్కింగ్ జర్నలిస్టులకు నివేశనా స్థలం మంజూరు చేసి అందరికీ సమన్యాయం చేయవలసిందిగా చీరాల వర్కింగ్ జర్నలిస్టులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చీరాల నియోజకవర్గంలో జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ముసుగులో జరిగిన అక్రమాలపై ప్రజా సమస్యల పరిష్కార వేదికలో చేసిన ఫిర్యాదు పై విచారణ లో భాగంగా బుధవారం ఉదయం చీరాల తహసిల్దార్ గోపికృష్ణ వర్కింగ్ జర్నలిస్టులను విచారించారు. 2008 సంవత్సరంలో చీరాల రెవిన్యూ సర్వే నెంబరు 396/5 నందు జర్నలిస్టు కోటాలో ఒక్కొక్కరికి రెండు సెంట్లు నివేశన స్థలములు పొందిన 12 మంది మరలా 2018లో ఈపురుపాలెం గ్రామ రెవెన్యూ సర్వే నంబరు 859/3 నందు మూడు సెంట్లు పొందడం జరిగిందని ఫిర్యాదులో పేర్కొన్నారు. జర్నలిస్టుల కోటాలో నివేశన స్థలాలు మంజూరు చేస్తున్న ప్రతి సందర్భంలో చీరాల నియోజకవర్గంలో రాజకీయ పలుకుబడిన ఉపయోగించి కొంతమంది వ్యక్తులు జర్నలిస్టుల ముసుగులో చేసిన అక్రమాల కారణంగా వర్కింగ్ జర్నలిస్టులు ప్రతిసారి అన్యాయానికి గురవుతున్నారని సీనియర్ జర్నలిస్టు నాగార్జున రెడ్డి తహాసిల్దార్ కి తెలిపారు. చీరాల నియోజవర్గంలో 2000 సంవత్సరం నుండి ఇప్పటివరకు జర్నలిస్టు కోటాలో నివేశనా స్థలములు పొందిన లబ్ధిదారులను గుర్తించి రెండు పర్యాయములు నివేశన స్థలములు పొందిన వారి నుండి తిరిగి స్వాధీనం చేసుకుని ఇప్పటివరకు నివేశన స్థలం పొందని వర్కింగ్ జర్నలిస్టులందరికి కేటాయించు విధంగా తగు చర్యలు తీసుకుని అవినీతికి పాల్పడి, చట్ట వ్యతిరేకంగా వ్యవహరించి అధికార దుర్వినియోగానికి పాల్పడిన రెవెన్యూ అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకునే విధంగా చట్టబద్ధంగా వ్యవహరించాలని వర్కింగ్ జర్నలిస్టులు డిమాండ్ చేశారు. విచారణకు హాజరైన వర్కింగ్ జర్నలిస్టులతో అన్ని విషయాలను చర్చించిన అనంతరం తహసిల్దార్ గోపికృష్ణ మాట్లాడుతూ రెవిన్యూ రికార్డులను పరిశీలించి చట్టబద్ధంగా అన్ని చర్యలు తీసుకుంటామని జర్నలిస్టులందరికీ న్యాయం జరిగే విధంగా కృషి చేస్తామని, జర్నలిస్టులకు నివేశన స్థలాలు మంజూరు విషయమై జిల్లా కలెక్టర్ కు సమగ్రంగా నివేదిక సమర్పించి జర్నలిస్టులందరికీ నివేశన స్థలాలు మంజూరు కి సహకరిస్తామని హామీ ఇచ్చారు. చీరాల తహసిల్దార్ కార్యాలయంలో జరిగిన విచారణకు హాజరైన వారిలో వర్కింగ్ జర్నలిస్టులు దిక్సూచి రాంబాబు, క్రైమ్ కౌంటర్ సిహెచ్ చిన్న, విశాలాంధ్ర ప్రతినిధులు గుమ్మడి సూర్యప్రకాష్ గుడిమోటి అశోక్ కుమార్, క్యాపిటల్ వాయిస్ కోటేశ్వరరావు, టెన్ టీవీ ప్రతినిధి దాసరి మణికంఠ తదితరులు ఉన్నారు.



# మురుగు కాలువలో పూడిక తొలగింపు



(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, అక్టోబర్ 16)

పట్టణంలో బుధవారం 30వ వార్డులో మురుగు కాలవ పూడిక తొలగించటం జరిగింది. ఈ కార్యక్రమంలో మాచర్ల పట్టణ టిడిపి అధ్యక్షులు కొమెర దుర్గారావు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వచ్చిన కొద్ది రోజుల్లోనే ప్రతి సమస్యను తెలుసుకొని పరిష్కరించడం జరుగుతుంది. గత ప్రభుత్వంలో పేరుకుపోయిన మురుగును చెత్తాచెదారాన్ని తొలగించుకుంటూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని అని ఆయన అన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ పోలూరి నరసింహారావు, మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ మాచర్ల పట్టణవాసులు ఎలాంటి ఇబ్బంది పడకుండా చూసుకోవడం మా బాధ్యతని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది డిఈ ఏఈ, పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## 300 మంది తుఫాను బాధితులకు ఆహారం అందజేత





(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, అక్టోబర్ 16)

నెల్లూరు ఇందిరమ్మ కాలనీలో మేనేజ్మెంట్ కమిటీ సభ్యులతో కలిసి 300 మంది తుఫాను బాధితులకు ఆహార పొట్లాలు మంచినీరు ప్యాకెట్లు రెడ్ క్రాస్,చైర్మన్ ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి పంపిణీ చేశారు. ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ తుఫాను బాధితులు ఆదుకునేందుకు అట్రాస్ ఎల్లప్పుడు ముందుంటుందని అన్నారు. 1000 మంది తుఫాను బాధితులకు, ఆహార పొట్లాలు మంచినీరు ప్యాకెట్లు అందిస్తున్నామని తెలిపారు. అవసరమైతే రానున్న రెండు రోజుల్లో ఈ కార్యక్రమాన్ని మరికొన్ని ప్రాంతాల్లో చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెడ్క్రాస్ ట్రెజరర్ సురేష్ జైన్, మేనేజింగ్ కమిటీ సభ్యులు మలిరెడ్డి కోటారెడ్డి, కలికి శ్రీహరిరెడ్డి, డిజాస్టర్ మేనేజ్మెంట్ కమిటీ కన్వినర్ భాస్కర్రెడ్డి, జూనియర్ రెడ్ క్రాస్ కో కన్వీనర్ సురేఖ, బ్లడ్ బ్యాంక్ కన్వీనర్ అజయ్ బాబు, రెడ్ క్రాస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

## పల్లె పండుగ వారోత్సవాలు కల్లూరు గ్రామం



(షణ్ముఖ వెలుగు, దొరవారి సత్రం, అక్టోబర్ 16)

తిరుపతి జిల్లా దొరవారి సత్రం మండలం కల్లూరు గ్రామపంచాయతీలో పల్లె పండుగ వారోసత్సవాలు సర్పంచ్ ఇత్తగుంట పురుషోత్తం మాజీ జెడ్పీటీసీ ఇట్టగుంట వెంకటరత్నయ్య ఆధ్వర్యంలో జరిగింది. కల్లూరు పంచాయతీలో రూ.10 లక్షలకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో పి గోవర్ధన్ పంచాయతీ కార్యదర్శి భీమవరం మధు ఏపీఓ భాస్కరయ్య టెక్నికల్ బట్ట కాటయ్య, ఫీల్డ్ అసిస్టెంట్ చిట్టుబోయిన చంగయ్య, టిడిపి కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## సొంత నిధులతో సహాయక చర్యల్లో సర్పంచ్

**బుజ్జి (బ్రదర్స్), గోను చంద్ర శేఖర్ రెడ్డి**

**మరమ్మతులు పూర్తి**

(షణ్ముఖ వెలుగు, పామూరు, అక్టోబర్ 16)





కొవిలంపాడులో బుధవారం కురిసిన భారీ వర్షాలకు చెరువు కలువ తెగి వర్షపు నీరు మొత్తం ఇళ్లలోకి చేరి ఇంట్లో నుండి రాకపోకలకు ఆటంకం కలగకుండా గ్రామ పంచాయతీ పెద్దలు ఆమడ సాని కేశవ రెడ్డి , దొన పాటి మోహన్ రెడ్డి. దోనపటి లక్ష్మి నారాయణ రెడ్డి. సహకారంతో వెంటనే గ్రామ సర్పంచ్ జేసీబీ సాయంతో మరమ్మతులు చేపట్టారు. అనంతరం సిఎస్ పురం మండల తహసీల్దార్ సలహా మేరకు చెరువు కట్ట కలువ గండి పూడిచేందుకు సర్పంచ్ ఆధర్యంలో సొంత నిధులతో సిమెంట్ బస్తాలు మరియు గ్రావెల్ వేర్పాటు చేసి గండి పుడీచనారు విషయాన్ని నేషనల్ హైవే వారికి తెలియజేసి వారి ద్వారా కాలువ గండి శాశ్వత పరిష్కారం అవుతుందని సర్పంచ్ బుజ్జి బ్రదర్స్ గ్రామస్తులకు హామీ ఇచ్చారు.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com

# మద్యం షాపుని ఎత్తివేయాలి

## మహిళలు, యువకులు ఆందోళన- నివాసాల మద్యం షాపు ఎత్తివేయాలని ధర్నా




**(షణ్ముఖ వెలుగు, వేటపాలెం, అక్టోబర్ 16)**
మండలంలోని ఓరుగంటి రెడ్డి వీధిలో నివాసాల మధ్య మద్యం షాపు ఏర్పాటును నిరసిస్తూ మహిళలు యువకులు చిన్న పిల్లలు ఆందోళనకు దిగారు. బుధవారం సాయంత్రం ఓరుగంటి రెడ్డి వీధిలోని బాణం బీడీ ఫ్యాక్టరీ ఎదురు మద్యం షాపు ఏర్పాటు చేయడాన్ని వ్యతిరేకిస్తూ స్థానికులు ఆందోళనకు దిగారు. మద్యం షాపు ఎత్తివేయాలంటూ, స్పష్టమైన హామీ ఇవ్వాలంటూ పెద్ద ఎత్తున మహిళలు పిల్లలు యువకులు నినాదాలు చేస్తూ ధర్నా నిర్వహించారు. విషయం తెలుసుకున్న వేటపాలెం స్టేషన్ హౌస్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు తన సిబ్బందితో ఆందోళన చేస్తున్న యువతి యువకులతో మాట్లాడి సర్ది చెప్పే ప్రయత్నం చేశారు. స్థానిక యువకులు ప్రభుత్వం నుండి స్పష్టమైన హామీ ఇచ్చి మద్యం షాపుని ఎత్తివేస్తామని తేల్చి చెప్పాలని డిమాండ్ చేశారు. రెండు గంటలకు పైగా ఆందోళన కొనసాగడంతో ఎస్ఐ వెంకటేశ్వర్లు పోలీసు ఉన్నతాధికారులతో మరియు వేటపాలెం తహసిల్దారు శివ పార్వతి తదితరులతో మాట్లాడి ఆందోళనకారులలో సర్ది చెప్పే ప్రయత్నం చేశారు. మద్యం షాపును ఏర్పాటు చేస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని మహిళలు ఆగ్రహం వ్యక్తం చేశారు. జర్నలిస్టు నాగార్జున రెడ్డి మాట్లాడుతూ మద్యం షాపు ఏర్పాటు చేస్తున్న భవనానికి ఆనుకొని సుమారు 12 ఎకరాల స్మశానం ఉన్నదని చుట్టుపక్కల ఫ్యాక్టరీ సినిమా హాలు ఉండటం వలన నిత్యం రాకపోకలు జరిగే నివాసాల మధ్య మద్యం షాపును ఏర్పాటు చేయటానికి స్థానికులు తీవ్ర అభ్యంతరం తెలియజేస్తున్నారని, విషయమై ఇప్పటికే ప్రజా సమస్యల పరిష్కార వేదికలో కలెక్టర్ ఫిర్యాదు చేయడం జరిగిందని తెలిపారు.

ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తాం

వేటపాలెంలో ఓరుగంటి రెడ్డి వీధిలో మద్యం షాపు ఏర్పాటను స్థానికులు వ్యతిరేకిస్తున్న విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి సమస్యను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని ఆందోళన కారులకు వేటపాలెం తహాసిల్దార్ శివపార్వతి నచ్చచెప్పే ప్రయత్నం చేశారు. ఇప్పటికే చీరాల ఆర్డీవో దృష్టికి తీసుకువెళ్లడం జరిగిందని, పోలీసు రెవెన్యూ అధికారులు ఈ సమస్యపై సమీక్షిస్తున్నారని తాసిల్దార్ తెలియజేయడంతో స్థానికులు ఆందోళనను విరమించారు.

# ఉగ్ర రూపం దాల్చిన మామిడి కాలువ



**(షణ్ముఖ వెలుగు, నాయుడుపేట, అక్టోబర్ 16)**
తుఫాన్ కారణంగా రెండు రోజుల నుంచి తిరుపతి జిల్లా వ్యాప్తంగా విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. నాయుడుపేటలోని మామిడి కాలువ నీటి ప్రవాహంతో ఉద్ధృతంగా ప్రవహిస్తోంది. దీంతో పున్నేపల్లి, నెమళ్లపూడి, కర్రబల్లవోలు, కొత్తపేట గ్రామాలకు రాకపోకలు స్తంభించాయి. మామిడికాలువ ప్రవాహం స్వర్ణముఖి నదిలో కలుస్తున్నప్పటికీ సమీపంలో గల పొలాలలో కూడా వరద నీరు చేరడంతో రైతులు తీవ్ర విచారం వ్యక్తం చేస్తున్నారు.

# సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన యాగంటి



**(షణ్ముఖ వెలుగు, మాచర్ల, అక్టోబర్ 16)**
దుర్గి మండలం శ్యమరాజుపురం గ్రామంలో గ్రామ పంచాయతీ “పల్లె పండుగ” వారోత్సవాలలో రూ.10 లక్షలతో సీసీ రోడ్డు, డ్రెయిన్స్ నిర్మాణానికి మాచర్ల మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ యాగంటి మల్లికార్జునరావు శంకుస్థాపన చేశారు. గోపాలా మిత్ర పథకంలో భాగంగా గ్రామంలో మూడు గోశాల షెడ్యూల్ నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ.శంకర్ ,జానికి రామయ్య జెడ్పిటిసి. ఎంపీటీసీ. పి.ఆర్.డిఇ., ఏ. ఈ. గ్రామ టీడీపి నాయకులు శ్రీను ,గౌరీ ,బుజ్జి, నాగేశ్వరావు , కార్యకర్తలు పాల్గొన్నారు.

# 27న శ్రీగిరిలో సుదర్శన హెూమం



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, అక్టోబర్ 16)**
ఒంగోలులోని కుర్తాళం శ్రీ సిద్ధేశ్వరీ పీఠ పాలిత శ్రీగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయంలో ఈ నెల 27వ తేదీ ఆదివారం ఉదయం 9 గంటలకు సుదర్శన హెూమం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు శ్రీగిరి దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్ పర్సన్ ఆలూరు ఝాన్సీ రాణి, కార్య నిర్వహణ ధర్మకర్త సి వి రామకృష్ణా రావు వెల్లడించారు. సుదర్శన హెూమంలో పాల్గొనదలచిన భక్తులు ఈ నెల 24వ తేదీలోగా 7981688677 నంబర్‌ను సంప్రదించి తమ పేర్లను నమోదు చేసుకోవాలని సూచించారు. శ్రీగిరి దేవస్థానం వ్యవస్థాపక ధర్మకర్త దివంగత ఆలూరు వేంకట రమణా రావు 71వ జయంతి సందర్భంగా నిర్వహించే ప్రత్యేక కార్యక్రమంలో భక్తులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని శ్రీగిరి ఆలయ నిర్వాహకులు కోరారు.

# ఇక్కడ మద్యం దుకాణానికి అనుమతులు ఇవ్వకండి



**(షణ్ముఖ వెలుగు, వరదయ్యపాలెం, అక్టోబర్ 16)**
ప్రభుత్వ మద్యం దూకాణాలు మూతపడి కొత్త దుకాణాలు ప్రారంభిస్తున్న వేళ మా ఇల్లు, గుడి దగ్గర వైన్ షాపు ఉండకూడదు అంటూ వరదయ్యపాలెంలోని గ్రామస్తులు అభ్యంతరాలు తెలియజేస్తూ ఎక్సైజ్ అధికారులకు, పోలీసులకు లిఖితపూర్వకంగా అర్జీలు అందజేశారు. ఇళ్ల మధ్య ఆడవాళ్లు శ్రీ సిటీకి వెళ్లి వస్తూ బస్సులు ఎక్కే ప్రదేశం , పదో తరగతిలోపు విద్యార్థిని, విద్యార్థులు స్కూల్ కి వెళ్లి వస్తున్న సమయంలో ఈ వైన్ షాపుల వల్ల పడే ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని గోపాలరావు కాలనీకి వెళ్లే దారి వద్ద ఉన్న వైన్ షాపుకు అనుమతి ఇవ్వకూడదని స్థానికంగా ఉన్న 25 కుటుంబాలకు చెందినవారు ఈరోజు వరదయ్యపాలెంలో సత్యవేడు ఎక్సైజ్ సీఐ దశరథరామి రెడ్డికి, సత్యవేడు సర్కిల్ ఇన్స్పెక్టర్ మురళికి వినతి పత్రం అందజేశారు. బుధవారం వరదయ్యపాలెం హరిజనవాడకి సమీపంలో వెంకటేశ్వర స్వామి గుడి దగ్గర నిబంధనలకు విరుద్ధంగా కొత్త వైన్ షాపు ప్రారంభించడంతో ఆగ్రహించిన మహిళలు, గ్రామస్తులు తమ అభ్యంతరం తెలియజేస్తూ మద్యం దుకాణాన్ని మూయించారు. ఇకనైనా సంబంధిత అధికారులు నిబంధనలకు విరుద్ధంగా ఏర్పాటుచేసిన మద్యం దుకాణానికి అనుమతులు ఇవ్వకూడదు అని ఒకవేళ అలా జరగని పక్షంలో తమ పోరాటాన్ని కొనసాగిస్తామన్నారు. కొత్తగా వస్తున్న మద్యం దుకాణాల ఏర్పాటుపై వస్తున్న అభ్యంతరాలపై సత్యవేడు ఎక్సైజ్ సీఐ దశరథరామరెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతానికి ప్రొవిజన్ మీదనే మద్యం అమ్మకాలు కొనసాగుతాయని ఎవరికి పర్మనెంట్ లైసెన్సులు మంజూరు కాలేదని అన్నారు. అందరికీ పర్మనెంట్ లైసెన్సులు వచ్చిన తర్వాత మద్యం షాప్ యజమానులు ఏర్పాటు చేసే ప్రదేశంలో గ్రామస్తుల నుంచి వస్తున్న అభ్యంతరాలను పరిగణంలోకి తీసుకొని ఎవరికీ ఎటువంటి ఇబ్బందులు లేకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తామని ఆయన తెలిపారు.

# ఉప్పుటేరు ఉధృతంగా ప్రవహించడంతో బందోబస్తు ఏర్పాటు

## ఉలవపాడు ఎస్ఐ కె అంకమ్మ




**(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, అక్టోబర్ 16)**
బంగాళాఖాతంలో వాయుగుండం ప్రభావంతో గత మూడు రోజులుగా భారీవర్షాలు కురుస్తుండటంతో ఉలవపాడు మండల పరిధిలోని బద్దిపూడి మాచవరం మధ్యలో ఉన్న ఉప్పుటేరు ఉధృతంగా పొంగి అక్కడ ఉన్న రోడ్డుపై రెండు అడుగుల ఎత్తులో నీరు ప్రవహిస్తూ ఉండడంతో మార్గమధ్యంలో చెట్టు విరిగి రోడ్డుకి అడ్డంగా పడటంతో ఎస్ఐ కె.అంకమ్మ అక్కడ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసి ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎవరూ కూడా ఆ దారిలో వెళ్లకుండా ముళ్ళకంచను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉలవపాడు ఎస్ఐ కె. అంకమ్మ, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# అందిన కాడికి దోచుకోవడం.... అడ్డం తిరిగితే ఆ డబ్బు తిరిగి చెల్లిస్తాం

మాడబ్బులు ఏమయ్యాయి?
సమాఖ్యల నుంచి బ్యాంక్‌లో చెల్లించమని ఇచ్చిన డబ్బు స్వాహాపై విచారణ
ఉద్యోగులు మోసం చేస్తే క్రిమినల్ చర్యలు తీసుకోరా?
రికవరీ తోపాటు శాఖాపరమైన చట్ట పరమైన చర్యలు తీసుకోవాలి
పొదుపు గ్రూప్‌ల మహిళలు డిమాండ్




**(షణ్ముఖ వెలుగు, జరుగుమల్లి, అక్టోబర్ 16)**
కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గ్రామీణ మహిళల సాధికారత, సాధించాలంటే ఆర్థికంగా పటిష్ఠం కావడంతో పాటు నాయకత్వ లక్షణాలు కలిగి ఉండాలని పొదుపు గ్రూప్ లకు ప్రాధాన్యత నిచ్చింది. ఆర్థిక స్వావలంబన సాధించేందుకు ప్రభుత్వం ప్రోత్సాహకంగా చేపట్టిన కార్యక్రమాలు సమాఖ్యల పర్యవేక్షణ, పరిశీలన, సమన్వయం చేసే సిబ్బంది చేతివాటం ప్రభుత్వ ఉద్దేశాన్ని నీరు కారుస్తుంది. అలాంటి సంఘటనకి ప్రకాశం జిల్లా కొండపి నియోజకవర్గం జరుగుమల్లి మండలంలో వెలుగు చూసింది. క్షేత్ర స్థాయిలో పొదుపు మహిళలు గ్రూప్‌లు, సభ్యుల పొదుపు, వాటి పర్యవేక్షణ, పరిశీలన, సమన్వయం చేసే యంత్రాంగం నిద్రావస్థ స్పష్టంగా వ్యక్తం అవుతుంది. పొదుపు గ్రూప్ ల మహిళలు అరకొర చదువుతో అంతా వీవోఏలు అధికారులు సిబ్బంది పై ఆధారపడతారు. పొదుపు మహిళల సాధికారత కన్నా వారి అమాయకత్వాన్ని ఆసరాగా తీసుకుని వి వో ఎ లు తమ చేతివాటాన్ని ప్రదర్శిస్తూ పొదుపు మహిళలు బ్యాంక్‌లలో జమ చేయకుండా స్వాహా చేయడం వెలుగు చూడడంతో పొదుపు మహిళలు విచారణకు వచ్చిన అధికారులను నిలదీశారు. దానితో విచారణకు వచ్చిన అధికారులు పొదుపు మహిళలు తమ గోడును వ్యక్తం చేశారు.విచారణ సందర్భంగా పొదుపు మహిళల ఆవేదన విన్న అధికారులు ముక్కున వేలు వేసుకున్నారు. పొదుపు మహిళలు విచారణ అధికారులు ముందు తమ గోడు వినిపించడంతో మోసం చేసి బ్యాంకులో జమ చేయాల్సిన వీవోఏ తాను కాజేసిన నిధులకు సంబంధించి చేసిన తప్పును లిఖిత పూర్వకంగా ఒప్పుకున్నారు. దీనిలో భాగంగా జరుగుమల్లి మూడు గ్రామాలకు చెందిన వి వో ఎ మిడసల జ్యోతి తాను చేసిన మోసాన్ని లిఖిత పూర్వకంగా ఒప్పుకున్నారు. పొదుపు సంఘాల మహిళలు తమ పొదుపు సంఘాలకి చెందిన సభ్యుల నుండి బ్యాంక్‌కి చెల్లించమని ఇచ్చిన సొమ్మును బ్యాంక్‌లలో చెల్లించకుండా ఏడు లక్షల ఇరవైనాలుగు వేల రూపాయలను తన ఖాతాలో జమ చేసుకున్నానని వాటిని కొంత సమయం తర్వాత చెల్లించాలని తన లిఖిత పూర్వక లెటర్ ద్వారా తెలిపించింది. శ్రావణి పొదుపు సంఘం వారు రెండు లక్షలు, అంబేత్కర్ సంఘం రూ.45 వేలు, ధనలక్ష్మి రూ.1.30 లక్షలు, యశ్వంత్ రూ.99 వేలు, సంధ్య గ్రూప్ రూ.2.50 లక్షలు చెల్లించగలనని జరుగుమల్లి మండల సమాఖ్య వారికి విచారణ అధికారికి లిఖిత పూర్వకంగా లెటర్ ఇచ్చారు. కొంత సమయం ఇస్తే తను స్వాహా చేసిన ఏడు లక్షల ఇరవై నాలుగు రూపాయాలను తిరిగి చెల్లిస్తానని అట్లా చెల్లించక పోతే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరింది.

